ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ ఉ కలదు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీలు వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 4 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 299
Wednesday 4 march 2026 | Vol.No 27 Issue No .299
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## కనువిందు చేసిన చంద్రగ్రహణం


ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం



మిగతా 2లో..

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

వారంలో ఇది రెండోసారి




మిగతా 2లో..

## కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు



మిగతా 2లో..

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



హైదరాబాద్,మార్చి 3 : రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ మిగతా 2లో..

# ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

- విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన
- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,మార్చి 3 : రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా మిగతా 2లో..






## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

హైదరాబాద్,మార్చి3 : ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం మిగతా 2లో..



## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,మార్చి3 : మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా మిగతా 2లో..

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్,మార్చి 3 : అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా





ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి మిగతా 2లో..

## మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

- నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న
- కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న

హైదరాబాద్,మార్చి 3 : హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది మిగతా 2లో..



## మూడు వారాల్లోగా ఇబ్రహింపట్నం మున్సిపల్ ఎన్నిక

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు




హైదరాబాద్,మార్చి 3 : ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మిగతా 2లో..

## ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

- మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ

న్యూఢిల్లీ,మార్చి3 : ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై మిగతా 2లో..



# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

- హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం
- అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు
- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

అమరావతి,మార్చి 3 :రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. మిగతా 2లో..



## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

- ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్



మహబూబ్‌నగర్,మార్చి3 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టడంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. విచారణ అనంతరం బాధ్యులైన నలుగురిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేసింది. జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. రెండు రోజుల తర్వాత మిగతా 2లో..

## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

- మోడీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట
- మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,మార్చి 3 : అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన మిగతా 2లో..



## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మూడు వారాల్లోగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నిక

ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

# ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బ్జడెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాం÷–రతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద,మార్చి3 : తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ–మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ–మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ–మెయిల్ పంపినట్లు సమాచారం.ఈ –మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

# కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి3: రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు. ఆకులు రాలే శిశిరం నుంచి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ, ప్రకృతిలో నూతనత్వానికి సూచకంగా హోళీ నిలుస్తుందని కేసీఆర్ తెలిపారు. ఆశలు అడుగంటి ఉన్న తెలంగాణ ప్రజల్లో, కొత్త ఆశలు విశ్వాసాలు తిరిగి పుంజుకోవాలని, ప్రజల నడుమ మరింతగా సహోదరతత్వం పెంపొందాలని హోలీ సందర్భంగా కేసీఆర్ ఆకాంక్షించారు.

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది. మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు , 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని వివరించింది. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారు చేశామని వెల్లడించింది .

## తెలంగాణలో అప్పు చేయకుండా

# పూటగడవని స్థితి

చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్– నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి – మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ – ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్ధం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బందీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.

# ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా–ఇజ్రాయిల్–ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

# విద్యుత్ వినియోగంలో అరుదైన మైలురాయి

**- వేసవి ప్రారంభంలోనే 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్**

**- పటిష్ట విద్యుత్ విధానం అవలంబించడంతోనే సాధ్యం**

హైదరాబాద్,మార్చి 3 : వేసవి మొదలై అప్పుడే ఎండలు ముదురుతున్నాయి. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 11:01 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. వేసవి కాలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న తరుణంలో, ఇంతటి భారీ స్థాయిలో విద్యుత్ అవసరం ఏర్పడినప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అంతరాయం కూడా లేకుండా సరఫరాను కొనసాగించి రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ సమర్థతను చాటుకున్నాయి. గతేడాది మార్చిలో నమోదైన 15,623 మెగావాట్ల రికార్డును, అలాగే గత నెలలో నమోదైన గణాంకాలను ఈ కొత్త రికార్డు వెనక్కి నెట్టేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధి, ఐటీ రంగ విస్తరణతో పాటు ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి అవసరాల కోసం రైతాంగం మోటార్లను పెద్ద ఎత్తున వినియోగిస్తుండటం, పట్టణ ప్రాంతాల్లో ఏసీల వాడకం పెరగడం వంటి అంశాలు విద్యుత్ వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చాయి. భౌగోళికంగా చిన్న రాష్ట్రమైనప్పటికీ, విద్యుత్ డిమాండ్ విషయంలో తెలంగాణ ఇప్పుడు రాజస్థాన్ , మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతోంది. పంజాబ్, హర్యానా వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉండటం ఇక్కడి ఆర్థిక పురోగతికి నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చారిత్రాత్మక ఘనతపై ఉప ముఖ్యమంత్రి , ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయి డిమాండ్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేసిన ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులను , సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రం ఎంతటి భారీ డిమాండ్‌నైనా తట్టుకునేలా సబ్–స్టేషన్ల పటిష్ఠత, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ 19,000 మెగావాట్లను దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, దానికి తగినట్లుగా 'సమ్మర్ యాక్షన్ ప్లాన్'తో ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

న్యూఢిల్లీ,మార్చి 3 :ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చంద్రగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి బంధువులు కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో మార్చురీలో కుక్కల శబ్దం రావడంతో దగ్గరికి వెళ్లి చూసిన బంధువులకు ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం కనిపించింది. కుటుంబీకులు ఈ ఘటనను వీడియో తీసి, సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఇంత ఘోరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్లు లేకపోవడం, సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగినట్టు తెలుసింది. దవాఖాన వైద్యులు, సిబ్బంది వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

# సంపాదకీయం

## హర్ముజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు !

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్ముజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మ్యూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది.ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మ్యూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్‌పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్ముజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.

హార్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్ముజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

## విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం ఐటీడీఏ పీవో రాహుల్



ఖమ్మం జిల్లా బ్యూరో, మార్చ్ 3 (విజన్ ఆంధ్ర) మార్చ్ 26 2026 – 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు) 40--సీట్లు, కచనపల్లి (బాలికలు) 40--సీట్లు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు(బాలురు--10 సీట్లు, బాలికలు--10 సీట్లు) భర్తీ చేయుటకు కొత్త ప్రవేశాలకు, గత సంవత్సరమునకు చెందిన ఖాళీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు (24) మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి హైదరాబాదు నందు (11) మొత్తం (35) సీట్లు నింపుటకు తగు క్రీడలను ఎంపికల కొరకు భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక జిల్లా స్థాయి నందు ఈనెల 16 మార్చి నుండి 18 మార్చి వరకు మరియు తుది ఎంపికలు ఐటీడీఏ (ఉమ్మడి జిల్లా) స్థాయిలో 28 మార్చ్ నుండి 30 మార్చ్ వరకు జరుగునని అన్నారు. 05వ తరగతి నందు ప్రవేశం కొరకు 31- 8- 2026 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు(పుట్టిన తేదీ 01-09-2015 నుండి 31-08-2017 మధ్యలో జనన తేదీ ఉన్నవారు) మరియు తగు ధ్రువీకరణ పత్రములు(విద్యార్థి ఆధార్ కార్డు, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, కులము, ఆదాయ దృవీకరణ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో-02) కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి దరఖాస్తులు 03-03-26 నుండి 14-03-26 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు సమర్పించి ఎంపిక కొరకు జిల్లా స్థాయిలో ఎంపికల కొరకు ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. అలాగే ఈ నెల 28 నుండి 30 తేదీలలో జరిగే తుది ఎంపికలు బ్యాటరీ టెస్ట్ (9 అంశముల) కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు మరియు భద్రాద్రి జిల్లా విద్యార్థులు వారి నివాస ప్రాంతమునకు దగ్గర ఉన్న ఏదైనా మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని మరియు కచనపల్లిల నందు హాజరు కావాలని, ఇట్టి తొలి ఎంపికల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు.
కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికులకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

## జిల్లాలో మహిళల బాలికల రక్షణకు షీ టీం బృందాల నిరంతరం పర్యవేక్షణ

### ఎస్పీ డి.జానకి



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 3 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినీల భద్రత కల్పించేందుకు షీ టీం బృందాలు నిరంతరం కృషి చేస్తా యని జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు, బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్ సిబ్బంది సివిల్ డ్రస్‌లో నిత్యం నిఘా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఫిబ్రవరినెలలో జిల్లాలో మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 20 ఫిర్యాదులు అందగా, అందులో 4 కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించగా, 14 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని చర్యలు తీసుకున్నామని, 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో పాటు 6 ఈ–పెట్టి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 12 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలోని 70 హాట్‌స్పాట్ ప్రాంతాలను సందర్శించి నిఘా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల్లో షీ టీమ్స్ బృందాలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. బాలికలు, విద్యార్థినులు తమపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయబడిందని, మహిళలు మరియు బాలికల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎవరైనా రోడ్డుపై అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, వేధింపులకు పాల్పడినా వెంటనే డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు మరియు మహిళలు తమ విద్యపై దృష్టి సారించి భవిష్యత్తును నిర్మించుకోవాలని, ప్రతి ఒక్కరి రక్షణ కోసం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. విద్యాసంస్థల వద్ద మరియు రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా వినియోగం, మానవ అక్రమ రవాణా, సెల్ఫ్ డిఫెన్స్, మహిళా మరియు బాలల రక్షణకు ఉన్న చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలు షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్

-ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు: ఎస్ ఈ ఉత్తమ్ జాడే





ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేని అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని అన్నారు . ఇప్పటివరకు జిల్లా లో 80 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను గుర్తించి, కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు . అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్, ఇతర సదుపాయాలు వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయని ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ–స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు. విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ ఈ ఉత్తమ్ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు



కారేపల్లి మార్చి 3 (విజన్ ఆంధ్ర): ు వన్యప్రాణులు మరియు మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని, నేడు కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మరియు మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 2026 ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా "ఔషధ మరియు సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం మరియు జీవనోపాధిని సంరక్షించడం" అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి.ప్రజల భాగస్వామ్యం: కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటవీ సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.
అధికారుల సందేశం: ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ, భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని, వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం మార్చి 3 (విజన్ ఆంధ్ర): హోలీ పర్వదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. చెడు పై మంచి గెలుపునకు సూచికగా 'కామ దహనం'తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది. హోలీ పండుగ సందర్భంగా బంధుమిత్రులతో, సాటి వారితో ఆనందం పంచుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. హోలీ పండుగ సందర్భంగా అందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు 5 మంది ఆటో డ్రైవర్లకు జైలు శిక్ష



పద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రరెడ్డి హెచ్చరించారు.మంగళవారం జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 6 మందిని పట్టుకొని, మంగళవారం సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఆర్.శశిధర్ ఎదుట హాజరు పరచగా, విచారణ అనంతరం ఒక ద్విచక్ర వాహనదారునికి రూ.1000/- జరిమానా విధించగా, మద్యం సేవించి ప్రయాణికుల ఆటోలు నడిపిన 5 మంది డ్రైవర్లకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించబడినది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి నిరపరాధుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ముఖ్యంగా ప్రయాణికులను తీసుకెళ్తున్న ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడపడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య. ఇటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయి. ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలపై చర్యలు

### జిల్లా ఎస్పీ డి. జానకి


మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 3 (విజన్ ఆంధ్ర): జిల్లాలో అపోహలు ఉద్రిక్తతలు కలిగించేలా సోషల్ మీడియా వేదికల ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం ,ఫేక్ న్యూస్ షేర్ చేయడం పై చట్టపరంగా చర్యలకు పరిగణించబడతాయని జిల్లా ఎస్పీ డి. జానకి హెచ్చరించారు . సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, నిర్ధారించని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సమాజంలో అపోహలు లేదా ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, కామెంట్లు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో సోషల్ మీడియా పర్యవేక్షణ కొనసాగుతోందని, చట్టాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, సామాజిక ఐక్యతను పరిరక్షించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ గారు కోరారు. ఎలాంటి అసత్య ప్రచారం లేదా అనుచిత పోస్టులు గమనించినట్లయితే జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వగలరు. అందించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది.

## మద్యం సేవించి వాహనం నడిపిన 17 మందికి రూ.1,63,000/- జరిమానా, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 3: సిద్ధిపేట జిల్లా కేంద్రంలో గల ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 17మందివ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజుతేదీ.03-మార్చి-2026 రోజున సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరు పరచగా విచారణ చేసి 17 మంది వ్యక్తులలో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష మిగతా 16మందికిరూ.1,63,000/- జరిమానా విధించారులి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఒక్కొక్కరికి రూ. 5000/- చొప్పున ఇద్దరికీ రూ. 10,000/- జరిమాన విధించినారుజైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలుఉల్లెం యాదగిరి , వయసు 41 సం, వృత్తి. కూలీ , నివాసంనాగిరెడ్డిపల్లి గ్రా, కొండపాక మండలం సిద్దిపేట జిల్లా . మూడు రోజులు జైలువిధించారుఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపైవెళ్లేఇతరవాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతు ందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వరి సాగు కోసం 'శౌర్య' శ్రేణిని పరిచయం చేసిన ఎస్కార్ట్స్




హైదరాబాద్, మార్చి 03 (విజన్ ఆంధ్ర) : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త 'సౌత్ స్పెషల్' వరి ట్రాక్టర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సిరీస్‌లో 39 హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. భారత దేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ కుబోటా, ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్‌ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా, డెప్యూటీ ఎండీ అకిరా కాటూ, హోల్ టైమ్ డైరెక్టర్, సీఎఫ్ఓ భరత్ మదన్, ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రాలు మాట్లాడుతూ ఇది తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్ట మొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ అన్నారు. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. దీని ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభం చేసిన సర్పంచ్ అర్వపల్లి

## రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్"



సత్తుపల్లి,(విజన్ ఆంధ్ర): సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల శంభునిగూడెం గ్రామంలో మంగళవారం లబ్ధిదారు సాధనాల మారేష్,ఆదిలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ సర్పంచ్ అర్వపల్లి నరసింహారావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, బీరాపల్లి సర్పంచ్ జయరాజు, జయలక్ష్మిపురం సర్పంచ్ గడిపర్తి. శ్రీను,ఉపసర్పంచ్ నాగేంద్ర,సీనియర్ నాయకులు అట్లూరి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ, ప్రజలు పాల్గొన్నారు.

# డివిజన్ 57లో వీధి దీపాల ఏర్పాటు చేసిన కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 3 (విజన్ ఆంధ్ర): మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 57 వ డివిజన్ పరిధిలోని పాల్సాబ్ గుట్ట , సుభాష్ నగర్, మిత్ర కాలనీ,థియేటర్ లైన్, రాజేంద్రనగర్ ప్రాంతాలలో గత కొంత కాలంగా వెలగని వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో అధునాతనమైన నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వీధి లైట్ల ఏర్పాటు సంబంధించి మున్సిపాలిటీలో అందుబాటులో లేని మెటీరియల్ ను కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ సొంతంగా ఆర్థిక సహకారం అందించి వీధి దీపాలను అమర్చారు... 57 డివిజన్ పరిధిలోని ప్రమాద పరిస్థితుల్లో ఉన్న స్తంభాలను, ఇనుప స్తంభాలను ఇప్పటికే కొన్ని తొలగించి కొత్తవి వేయించామని , ఇంకా మిగిలి ఉన్న వాటిని తమ దృష్టికి వచ్చిన వాటి స్థానంలో కొత్త గా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మేరకు విద్యుత్ ఉన్నతాధికారులతో చర్చించినట్లు తెలిపారు.డివిజన్ పరిధిలోని సమస్యల్ని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అనంత రెడ్డి, అఖిల సీతారామశాస్త్రి, లయన్ అశ్విని చంద్రశేఖర్ ఆడమ్స్,దశరథ్ నాయక్, కృష్ణయ్య రవికుమార్, శ్రీకాంత్ , రాజు , కేశవుల పర్యవేక్షణలో వీధి దీపాల ఏర్పాటు చేయడం జరిగింది.

# బాధితులకు అండగా పువ్వాడ పౌండేషన్..




ఖమ్మం మార్చి 3 (విజన్ ఆంధ్ర): వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో పువ్వాడ పౌండేషన్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు.వారు మాట్లాడుతూ పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. బాధితులకు గూడు దొరికే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు.


# జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాద్, మార్చ్03 (విజన్ ఆంధ్ర ) హోళీ పండుగను పురస్కరిం చుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నిం పాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# ఇంచార్జి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్






నిజామాబాద్, మార్చి03: (విజన్ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ గా(స్థానిక సంస్థలు) దిలీప్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఐ.ఏ.ఎస్ అధికారి అంకిత్ కు పదోన్నతి కల్పిస్తూ ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బదిలీ చేసిన విషయం విదితమే. ఆయన స్థానంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ గా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించిన మీదట, మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇంచార్జి అదనపు కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ ను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యా సీఎం రేవంత్ రెడ్డి గారు!? హ్యాపీ హోలీ.... మాకెందుకీ రక్త కేళి ....!!

**ఓట్లేసిన పాపనికి రక్తం కళ్ల చూస్తారా ..?**
**ప్రాణాలు పోతే గాని రోడ్డు పూర్తి చేయరా?**
**గుండ్లపల్లి - పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం లో నిర్లక్ష్యం వీడండి**
**నడి రోడ్డు పై నిరసన తెలిపిన బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి.**



గన్నేరువరం (విజన్ ఆంధ్ర): హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ సంబరాలు చేసుకుంటుంటే, గన్నేరువరం మండలంలో డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, అస్తవ్యస్తంగా , అసంపూర్తి పనులతో జాప్యం అవుతున్న గుండ్లపల్లి - పొత్తూరు రోడ్డు నిర్మాణ పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మొఖంపై రంగులు చల్లుకొని నడిరోడ్డులో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గుండ్లపల్లి ' పొత్తూరు రహదారి డబల్ రోడ్డు నిర్మాణం పట్ల కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న ఈ డబుల్ రోడ్డు కోసం దశాబ్దాలుగా ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో హామీలుడ ప్రతి ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటే, ఇక్కడి ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 71 కోట్ల రూపాయల జి.ఓ. తీసుకొచ్చి శంకుస్థాపన చేసి ప్రచారంతో సరిపెట్టుకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే "100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా" అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాలపై రక్తపు మచ్చలు పడుతున్నాయన్నారు. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షాకాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనన్నారు., ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి గుండ్లపల్లి పొత్తూరు డబల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# రైతులను నట్టేట ముంచిన టమాట ధర కిలో నాలుగు రూపాయలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 3: సిద్దిపేట జిల్లాలో టమాట పండించిన రైతుల టమాట పంట నట్టేట ముంచిందని చెప్పుకోవచ్చు పంట మార్పిడి చేయాలని ఉద్దేశంతో వరి పంట వేసి బదులుగా టమాట పండించే రైతులకు తీవ్ర నష్టాల్లో లోకిపోయినట్లు చెప్పుకోవచ్చుఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంట చేతికి వచ్చే సరికి రైతన్నల ఆశలు అడియాసలయ్యాయి. ఒకప్పుడు కిలో వంద రూపాయల ధర పలికిన టమాట, నేడు కేవలం రూ. 4కే పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కనీసం కోత ఖర్చులకు కూడా డబ్బు రాక, పండించిన పంటను పొలాల్లోనే వదిలేసి, తిరిగి నాగలితో దున్నేయాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని గజ్వేల్, ములుగు, హుస్నాబాద్, దుబ్బాక, సిద్దిపేట, చేర్యాల వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఈ రబీలో 1466 మంది రైతులు 893 ఎకరాల్లో టమాట పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ విస్తీర్ణంలో వర్గల్ మండలంలో 255 ఎకరాలు,ములుగుమండలంలో 257 ఎకరాలు, గజ్వేల్ మండలంలో 70 ఎకరాలు, నంగునూరు మండలంలో 63 ఎకరాలు, చిన్నకోడూరు మండలంలో 53.22 ఎకరాలు, మర్కూక్ మండలంలో 29.02 ఎకరాలు, సిద్దిపేట రూరల్ మండలంలో 26.04 ఎకరాలు, కొండపాక మండలంలో 24.06 ఎకరాలు, చేర్యాల మండలంలో 15.27 ఎకరాలు.రాయపోల్ మండలంలో 15.28 ఎకరాలు, దౌల్తాబాద్ మండలంలో 15.11 ఎకరాలు, మిరుదొడ్డి మండలంలో 14.10ఎకరాలు,జగదేవ్పూర్ మండలంలో 11.36 ఎకరాలల్లో పంట సాగుచేశారు. పంట సాగుకోసం రైతులు ఎకరాకు 70 నుంచి 80 వేల వరకు అందినకాడల్లా అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. కానీ పంట చేతికందే సమయంలో మార్కెట్లో ధరలేక పోవడంతో పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కిలోల టమాట బాక్స్కు మార్కెట్లో ధర రూ.100 చొప్పున పలుకుతుంది. గతంలో అదే బాక్స్కు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు ధర వచ్చేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంట తెంపి అమ్మితే కూలీలకు సరిపడా డబ్బు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెంపిన పంటను మార్కెట్కు తరలించలేక పంటను చేలల్లోనే పారబోసి కలియదున్నుతున్నారు. పెట్టుబడి కూడా రావడం లేదు నీటి ఎద్దడి ఉంటుందనే ఎకరా పొలంలో టమాట పంట సాగు చేశాను. పంట పెట్టుబడి కోసం విత్తనాలు, ఎరువులు, మందులతో కలిపి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టా. పంట చేతికందిన సమయంలో మార్కెట్లో కిలో ధర 4 రూపాయలు ఉండటంతో పంట తెంపిన కూలీ డబ్బు రావడం లేదు. పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు..

# ప్రజా పాలన - ప్రగతి పాలనపై జిల్లా కలెక్టర్లతో రేవంత్ రెడ్డి సమీక్ష



నిజామాబాద్ మార్చి 03:(విజన్ ఆంధ్ర ) డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఈ సమావేశంలో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు.. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై, ఇతర పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని,గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి అని, ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు. అంతే కాకుండావిద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని ,ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి అని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి తెలపడం జరిగింది.

# అధికారులకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఖమ్మం బ్యూరో మార్చ్ 3 ( విజన్ ఆంధ్ర ): మంగళవారం జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. సదస్సులో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి× రేవంత్ రెడ్డి. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి.. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి.99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి

# ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా చూడాలి వీడియో కాన్ఫరెన్స్లో రేవంత్ రెడ్డి



సిద్దిపేటజిల్లా ప్రతినిధి మార్చి 3: కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి.ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి.తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి.మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధులభాగస్వామ్యం ఉండాలి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే.హేమావతి పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టిని పరామర్శించిన డబ్ల్యూజేఐ



ఖమ్మం , మార్చి 3 (విజన్ ఆంధ్ర) : డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని మంగళ వారం పరామర్శించారు. ఇటీవల ఆయన కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఖమ్మంలోని కుటుంబ రావు ఇంటికి వెళ్ళి బాగోగులు తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ రావు ని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు వున్నారు.



గద్వాల :గద్వాల మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు ఉప్పల గోపాల్ రెడ్డి 33వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాలలో రాయల్ లాడ్జ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహమునకు అయన మనువడు సిద్దార్థ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రఘునాథ్ రెడ్డి, రవి రెడ్డి, రిషి రెడ్డి అభిమానులు, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్ రావు వైండింగ్ రాములు, కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, నూర్ అహ్మద్, అచ్చన్న గౌడ్, జితేందర్ రెడ్డి, భీమ్సేన్ రావు, విజయ్మే, నేజర్ రమేష్ గౌడ్, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హమాలి నాయకులు.వర్కర్స్ కు వారి కుటుంబ సభ్యుల మధ్య పండ్లు,పలహారాలు పంచారు. కీర్తిశేషులు గోపాల్ రెడ్డి1967,1985 సంవత్సరములలో రెండు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికైనారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆయన హయాంలోనే నిర్మాణం అయినది. నీతిగా,నిజాయితీగా పాలన సాగించిన ఉప్పల గోపాల్ రెడ్డి కి ఘనమైన నివాళులు అర్పించడమైనదని వైండింగ్ రాములు తెలిపారు.

# ధర్మపురి శ్రీనివాస్ అందరివాడు

**ఆయన వారసుడిగా పుట్టినందుకు గర్వంగా ఉంది**
**నిజామాబాద్ మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు మాజీ మేయర్ ధర్మపురి సంజయ్**



నిజామాబాద్ మార్చ్03:(విజన్ ఆంధ్ర ): ధర్మపురి శ్రీనివాస్ అందరి వాడని ఆయన జిల్లాతో పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరిని పార్టీల కతీతంగా కలుపుకొని గుణంతో పని చేశారని ఆయన వారసుడిగా పుట్టినందుకు గర్వంగా ఉందని ధర్మపురి సంజయ్ అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు కార్పొరేటర్లకు కౌన్సిలర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఇటీవల ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్ లందరికీ పార్టీలకు అతీతంగా సన్మానం చేయడానికి మున్నూరు కాపు కార్పొరేటర్లు కౌన్సిలర్లను ఒకతాటిపైకి తీసుకువచ్చారని కానీ బిజెపి నుంచి గెలిచిన కార్పొరేటర్లు ఈ సన్మాన కార్యక్రమానికి హాజరు కాలేదని మిగిలిన కార్పొరేటర్లకు సన్మానం చేసి బిజెపి నుంచి గెలిచిన కార్పొరేటర్లు రాకపోవడంతో వారి పేర్లతో ఉన్న కాలి కుర్చీలకు సన్మానం చేసి అసానం వ్యక్తం చేశారు కొంతమంది ఉన్న ఊరును తోడబుట్టిన అన్నదమ్ములను విడదీయాలని పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి సంస్కృతి మంచిది కాదని జిల్లా అభివృద్ధి కావాలంటే అందరూ కలిసి ఉంటేనే సాధ్యమైతుందని అన్నారు అందరూ కార్పొరేటర్లు కలిసి రావాలని సన్మానం పెడితే ఇలాంటి ధోరణి సరైంది కాదని అన్నారు కామెంట్ చేశారు ధర్మపురి సంజయ్.

# వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత జన్నారం ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ



జన్నారం, మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జన్నారం ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అడవిలో ఎన్నో జీవజాతులు నివసిస్తున్నాయని జీవ వైవిధ్యంలో మానవ జీవనం కూడా అడవితో ముడిపడి ఉందని ఆయన అన్నారు. అడవులు, వన్యప్రాణుల రక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యతను కలుగుతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్కల సంరక్షణకు 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ప్రారంభం

హైదరాబాద్, మార్చి 03 (విజన్ ఆంధ్ర) : పెంపుడు జంతువుల స్నాకింగ్, పెట్కేర్, ఆహార, పోషణ రంగాల్లో అంతర్జాతీయంగా పేరొందిన మార్స్ ఇన్ కార్పొరేటెడ్ సంస్థ, తమ కార్యకలాపాలు కొనసాగే సమాజాల్లో దీర్ఘకాలిక, అర్థవంతమైన ప్రభావాన్ని కలిగించేందుకు స్థాపించిన తమ సంస్థ దాతృత్వ విభాగం 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ద్వారా 7 లక్షల 26 వేల అమెరికన్ డాలర్ల గ్లోబల్ గ్రాంట్ ను ప్రకటించినట్లు మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా ఎండీ మనీష్ స్యాగ్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ పర్ణా సేనుప్తా తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం అమలులో భారత దేశాన్ని కీలకమైన మార్కెట్ గా గుర్తించారని తెలిపారు. వీధి కుక్కల సంతతి నిర్వహణకు సమగ్ర, శాస్త్రాధారిత దృక్పథంతో పాటు వెటర్నరీ సేవల విస్తరణ, దీర్ఘకాలిక మున్సిపల్, వృత్తిపరమైన సామర్థ్యవృద్ధికి 'హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్' భాగస్వామ్యం వహిస్తుందని తెలిపారు.

# వరుస చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

## వివరాలు వెల్లడించిన నిజామాబాద్ సీపీ పి సాయి చైతన్య

నిజామాబాద్ మార్చ్ 03:( విజన్ ఆంధ్ర)విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కాపర్ కాయిల్స్ టార్గెట్ గా చేసుకొని ,వర్ష చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను నిజామాబాద్ పోలీసులు పట్టుకున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కాపర్ కాయిల్స్ టార్గెట్నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో వరుస చోరీలుపట్టుబడిన వారిలో పాత నేరస్తులుఏడుగురు నిందితుల అరెస్టు, పరారీలో ముగ్గురు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ కాపర్ కాయిల్స్ టార్గెట్ గా చేసుకొని వర్ష చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను నిజామాబాద్ పోలీసులు పట్టుకున్నారు. గతంలో రోడ్ల పై ఉండే ఆవులను, వాహనాలను దొంగిలించి జైలుకు వెళ్లిన పాత నేరస్తులు జైల్లో తమకు పరిచయమైన ఇతర నిందితులతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేసుకొని నిజామాబాద్,నిర్మల్ జిల్లాలలో వరుసగా ట్రాన్స్ఫార్మర్స్ కాపర్ వైర్లను దొంగిలిస్తూ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్న ముఠాను పట్టుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కమిషనరేట్లో గల కమాండ్ కంట్రోల్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంతరాష్ట్ర ముఠా సభ్యుల వివరాలను వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన పలువురు దొంగిలించిన బైక్ పై తిరుగుతూ, రాగి వైర్లు ఉండే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగటిపూట రెక్కి నిర్వహించే వారిని తెలిపారు. రాత్రి సమయంలో వచ్చి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్లను దొంగిలించుకుపోయేవారు అని సీపీ పేర్కొన్నారు.నిర్మల్, జిల్లాతో బైంసా, బాసర, కుంటాల, నర్సాపూర్ తో పాటు నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్, నవీపేట్, బోధన్ రూరల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో వరుసగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేస్తూ, అందులోని రాగి తీగలను దొంగిలించి వాటిని విక్రయిస్తూ, అక్రమ డబ్బులు సంపాదించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ ముఠాను పట్టుకునేందుకు నిజామాబాద్ జిల్లా పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. అందుకోసం నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్ పర్యవేక్షణలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నవీపేట్ ఎస్సై శ్రీకాంత్, మాక్లూర్ ఎస్సైలు యాదగిరి గౌడ్, రాజశేఖర్, నిజామాబాద్ ఐదవ టౌన్ ఎస్సై గంగాధర్ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న ఈ అంతర్ రాష్ట్ర ముఠాలు పట్టుకున్నట్లు సీపీ పేర్కొన్నారు.ఈ ముఠాకు చెందిన అఫ్జల్ ఖాన్, అర్బాజ్ ఖాన్, అన్సార్, షేక్ తాహెర్, సిద్ధిక్ ఖాన్, మమ్మద్ అప్సర్, మహెబూబ్ ఖాన్, షేక్ ఆరిఫ్, మహమ్మద్ రాజా, బోర్గే బాలాజీ అను 10 మంది ముఠా సభ్యులను గుర్తించినట్లు తెలిపారు. ఈ ముఠాతో సంబంధం ఉన్న ఏడుగురిని ప్రస్తుతం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా అన్సర్, షేక్ తాహెర్, సిద్ధిక్ ఖాన్ అను ముగ్గురు నిందితులు పరాయిల్లో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన ఏడుగురు నేరస్తుల వద్ద నుండి 1.20 క్వింటాళ్ల కాపర్ కాయిల్స్, రూ.2 లక్షల 75 వేల నగదు, రెండు దొంగిలించిన ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షా తో పాటు చోరీలకు వినియోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు.ఈ ముఠాను పట్టుకునేందుకు కృషిచేసిన సిబ్బంది ఏఎస్ఐలు గఫార్, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్, కానిస్టేబుళ్లు రాజారెడ్డి, సందీప్ ,అబ్బులు, శ్రీకాంత్ గౌడ్, దత్తాత్రేగౌడ్, నాగరాజు, శంకర్, సాయిలు, రామకృష్ణ, సచిన్ ను ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య అభినందించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, సీఐ శ్రీనివాస్ ఎస్ఐలు శ్రీకాంత్ యాదగిరి, గంగాధర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

## పాలకల్తీకి ప్రభుత్వానిదే బాధ్యత

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

భద్రాచలం,మార్చి3 భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణాకు ఇవ్వాలని సీపీఐ తరపున కోరుతున్నామని సిపి జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. విభజన సందర్భంగా ఏపిలు కలిపిన ఆ ఐదు గ్రామాలు తెలంగాణలో తిరిగి విలీనం చేయాలన్నరు. లేకుంటే తీవ్ర సమస్యలు వస్తాన్నారు. ధార్మిక సంస్థల్లో కఠినమైన పాలసీలు తీసుకురావటం ద్వారానే లడ్డూ కల్తీ లాంటి సమస్యలు ఆగుతాయని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని, శ్రీలక్ష్మి చేసిన చిన్న తప్పిదం వలన ఆమె కెరీర్ దెబ్బతిందన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రలోభాలకు లొంగడంతోనే వ్యవస్తలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ లో జరిగిన దుర్ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని నారాయణ పేర్కొన్నారు. కల్తీ పాలు తాగటం వలన ప్రజలు చనిపోతున్నారని, డెయిరీలపై ప్రభుత్వ నియంత్రణ ఏమైందని ప్రశ్నించారు. నక్సలైట్లను చంపవచ్చు కానీ నక్సలిజాన్ని అంతం చేయలేరన్నారు. పేదరిక నిర్మూలన జరిగితే నక్సలిజం అవసరమే రాదన్నారు. అరవింద్ కేజ్రీవాల్ను అణగదొక్కాలని అవినీతి మరక అంటించారని ఆరోపించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లోనే సీబీఐ పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఆరు వేల కోట్లు ఉన్నాయని.. రెండు వేల కోట్లు విడుదల చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసును సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వానికి అప్పగించాలని నారాయణ కోరారు. అమెరికాకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులకు దిగడం దారుణమని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధం ఆందోళన కలిగిస్తుందన్నారు

# తుది మెరుగులు దిద్దుకొని ప్రతిష్ట ప్రారంభానికి సిద్ధమైన వీరభద్ర స్వామి ఆలయం

**అతిరథ మహారథుల సమక్షంలో విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు.**


**దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి వ్యూహ కర్త గా పనిచేసిన వేద పండితులు చొప్పకట్ల జనార్దన్ శర్మ కు కృతజ్ఞతలు తెలిపిన యాదవ నగర్ ప్రజలు.**








జూలూరుపాడు మార్చి 4 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని వేచి చూస్తున్న తరుణం రానే వచ్చింది. యాదవ నగర్ ప్రధాన కూడలి లో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులు దాదాపు సంవత్సర కాలం నుండి యాదవ నగర్ ప్రజల ఐక్యత సమిష్టి కృషితో గ్రామ పురోహితులు చొప్పకట్ల జనార్ధన శర్మ సూచన సలహాల మేరకు ఆలయ నిర్మాణం పనులు తుది మెరుగులు దిద్దుకొని విగ్రహ ధ్వజ స్తంభం ప్రాణ ప్రతిష్ఠ దేవాలయ ప్రారంభానికి సమయం ఆసన్నమైంది. ఈ దేవాలయ నిర్మాణ కార్యక్రమా పనులు ను గ్రామ పురోహితులు చొప్పకట్ల జనార్దన్ శర్మ తన భుజాన వేసుకొని కర్త కర్మ క్రియ తానై ఆలయ నిర్మాణం పూర్తి



చేశారు. అంతటి మహత్తర కార్యక్రమాన్ని కి తన సమయాన్ని కేటాయించి అహర్నిశలు శ్రమించిన ఆలయ నిర్మాణం పూర్తి చేసిన పురోహితులు జనార్ధన శర్మకు ఆలయ నిర్మాణ కమిటీ యాదవ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎట్టికేలకు నిర్మాణ పనులు పూర్తిచేసిన ఆలయం ప్రారంభ దశకు చేరుకుంది.మార్చి 4వ తారీఖు నుండి సాయంత్రం 5 గంటలకు గ్రామ దీప తోరణ లతో గ్రామ దేవతల ఆహ్వాన కార్యక్రమాలు ప్రతిష్ట సంబదత పనులు ప్రారంభమవుతాయి. మూడు రోజులపాటు ప్రతిష్ట సంబంధిత పలు పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతిష్ట ప్రారంభ పనులు వేద పండితులు నడుమ యోగాలు జరిపించడం తద్వారా పూజా కార్యక్రమాలు జరిపించబడతాయి. మార్చి 8 వ తారీకు ఉదయం 10 గంటల 45 నిమిషాలకు భద్రకాళి సమేత వీరభద్రుని విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయి. తదుపరి స్వామివారికి పూజా కార్యక్రమాలు భక్త జనావాళికి దర్శన కార్యక్రమం నిర్వహించి తద్వారా అన్నదాన ప్రసాదముల కార్యక్రమం జరుగును.

కార్యక్రమానికి ముఖ్యాతిదులు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాజ్యసభ సభ్యులు లెజెండరీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు, మాజీ డిసిసి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, రాజకీయ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పరిసర ప్రాంతాల వేద పండితులు పురోహితులు యాదవ నగర్ రక్త సంబంధ బంధువులు స్నేహితులు పాల్గొననున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి



స్వామివారి కృపకు పాత్రులు కాగలరు ఇదే ఆహ్వానంగా భావించి జూలూరు పాడు మండల పలు రాజకీయ పార్టీల నేతలు యువజన నాయకులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని వీరభద్రుని స్వామి కరుణాకటాక్షాలను పొందాలి అని యాదవ నగర్ ప్రజలు భద్రకాళి సమేత వీరభద్రుని ఆలయ కమిటీ కోరారు.

# హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ హోలీ పండగ

**చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించే ఒకే ఒక్క పండగ ఈ పండగ.**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ మార్చ్03:( విజన్ ఆంధ్ర): హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికీ దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగ కు ప్రత్యేక స్థానం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో మరియు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం రోజున చంద్రగ్రహణం ఉండటం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం రోజునే నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఒక రోజు ముందుగానే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఐక్యంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు. ఈ హోలీ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ప్రతీ సంవత్సరం కామ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఇందులో తాను కూడా హాజరవుతానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా , పాల్దే లక్ష్మీకాంతం ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ , కమిటీ సభ్యులు, మహిళా సంఘం కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంస్థల మరియు గల్లీ సంఘాల అధ్యక, కార్యదర్శులు మరియు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# నిజామాబాదు జిల్లాలో హోలీ పండుగ సందర్భంగా ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించగలరు:

## పోలీస్ కమిషనర్ వెల్లడి

## చట్టాన్ని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు



నిజామాబాద్ మార్చ్03:( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా పోలీస్ నివేదికల ప్రకారం కొంత మంది హోలీ పండుగ సందర్భముగా వివిధ రకాల రహదారులలో మరియు బహిరంగ ప్రదేశాలలో వారికి ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని చల్లడం లేదా ఇష్టపడని వ్యక్తులపై రంగు పూయడం వల్ల చికాకు కలిగిస్తున్నట్లు పోలీసు వారికి నివేదికలు అందాయి. కావున వీధుల్లో మరియు బహిరంగ ప్రదేశాలలో గుంపుగా ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాల కదలికలను నిషేధం గలదు. ఇవి శాంతిభద్రతలకు విఘాతం లేదా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తాయి. నిజామాబాద్ నగరంలో రహదారులు మరియు బహిరంగ ప్రదేశాలలో ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని చల్లడం లేదా ఇష్టపడని వ్యక్తులపై రంగు పూయడం నిషేధం గలదు. కాబట్టి, పైన పేర్కొన్న వాటిని పరిగణనలోకి తీసుకుని, నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టంలోని సెక్షన్ 22(1) లోని క్లాజ్ (డి) కింద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ పైన పేర్కొన్న ఆదేశాన్ని ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా "నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం" లోని సెక్షన్ 76 ప్రకారం చట్ట ప్రకారం ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది : 02.03.2026 సాయంత్రం 06:00 గంటల నుండి 05.03. 2026 ఉదయం 06:00 గంటల వరకు అమలులో ఉంటుంది.ఈ ఉత్తర్వును ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా సెక్షన్ 223 దీచీూ మరియు ఇతర చట్టాలు మరియు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం శిక్షకు గురవుతారు.ఇట్టి ఉత్తర్వులను నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ చర్యలు తీసుకోవడానికి సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ఇరాన్పై అమెరికా దాడులు తొలిసారిగా స్పందించిన చైనా

## వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్

బీజింగ్,మార్చి 3:ఇరాన్పై అమెరికా దాడులను చైనా ఖండించింది. తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని సూచించింది. లేని పక్షంలో ఈ ఘర్షణలు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ఈ ప్రకటనను విడుదల చేసింది. అన్ని సైనిక చర్యలకూ ముగింపు చెప్పడం తక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి సూచించారు. అమెరికా నేతృత్వంలో జరుగుతున్న దాడులు అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని కూడా చైనా కామెంట్ చేసింది. ఈ దాడులకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుమతి లేదని పేర్కొంది. ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా మండలి అత్యవసర ప్రాతిపదికన సమావేశం కావాలని చైనా సూచించింది. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని స్పష్టం చేసింది. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్తో చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ ఈ విషయమైన ఫోన్లో మాట్లాడారు. శాంతి నెలకొల్పే దిశగా ప్రయత్నాలు జరగాలని చెప్పారు.

# అధికారులకు పలు కీలక సూచనలు చేసిన సిఎం

**-నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 03 ( విజన్ ఆంధ్ర ) : గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి.99 డేస్ ప్రోగ్రాంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి

# ఎలుగుబంటి వేషధారణతో కోతులు పరార్



జన్నారం, మార్చ్ 03 (విజన్ ఆంధ్ర) : గాంధీనగర్కాలనిలో ఎలుగుబంటి వేషధారణ చూసి కోతులుపరరయ్యాయి. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపరిధికి చెందిన గాంధీనగర్ కాలనిలో కోతుల బెడద ఎక్కువ కావడంతో కాలనీ వాసులు ఇబ్బం దులు పడుతున్నారని కోతులను తరిమేయ్యాల న్న ఉద్దేశ్యంతో అక్కడి వార్డు సభ్యులు ముదుగు ప్రవీణ్ కుమార్ ఆలోచించి ఒక విన్నూత ప్రయోగా నికి శ్రీకారం చుట్టారు. మంగళవారం రోజున అదే కాలనీలోని ఒక వ్యక్తికి ఎలుగుబంటి వేషధారణ వేయించి కాలనిలో తింపడం మొదలు పెట్టారు. దీంతో ఎలుగుబంటి వేషధారణ చూసిన కోతులు ఎక్కడికక్కడ పారిపోవడం మొదలుపెట్టాయి. ఇ లాంటి ప్రయోగాన్ని చూసి కాలనీ వాసులు ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.

# జూలూరుపాడు ఘనంగా ఉత్సాహంగా హోలీ సంబరాలు

## ఆరోగ్య జీవన యాత్ర వాకింగ్ యోగ సభ్యుల సమక్షంలో



జూలూరుపాడు మార్చి 4 (విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలో ఆరోగ్య జీవన యాత్ర వాకింగ్ యోగ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణ లో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. సహజసిద్ధమైన రంగులతో రసాయనాలు లేని రంగులను ఈ హోలీ సంబరాల్లో ఉపయోగించుకొని ఆనందంగా కేరింతల మధ్య ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని ఉత్సాహాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా వారు సందేశాన్ని ప్రజలకు పంచారు సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని రసాయనాలు లేని రంగులను హోలీ పండుగకు ఉపయోగించుకొని కుటుంబ సభ్యులంతా రంగుల హోలీని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సభ్యులు బోసు నరేష్, నవీన్ ,సక్రు ,వెంకట్, సురేష్ ,సింగ్ రమేష్ ,సత్యనారాయణ ,వెంకటేశ్వర్లు, జి ప్రేమ్ ,కుమార్, జానీ ,మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

## బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి

## మొత్తం 9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ

న్యూఢిల్లీ,మార్చి 3: ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్గఢ్ నుంచి లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మీ వర్మ ఛత్తీస్గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

# సెకండ్ హ్యాండ్ టూ వీలర్ ఫైనాన్స్ పేరుతో అక్రమాలు..!

## -నేమ్ బోర్డు ఒకటి అగ్రిమెంట్ మరోటి సిబిల్‌లో మరో కంపెనీ!




సిద్దిపేట (విజన్ ఆంధ్ర), మార్చి 3: సిద్దిపేట పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న కొన్ని సెకండ్ హ్యాండ్ టూ వీలర్ షోరూంలపై ఫైనాన్స్ వ్యవహారాల విషయంలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా " ఎస్ ఎస్ బి ఐ జోన్ అండ్ ఆటోమొబైల్స్" మరియు " శ్రీ వెంకటేశ్వర బైక్ జోన్" పేరుతో నడుస్తున్న షోరూంలో ఫైనాన్స్ లావాదేవీలపై కస్టమర్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. షోరూం వద్ద ఒక ఫైనాన్స్ సంస్థ పేరు ప్రదర్శించగా, అగ్రిమెంట్ పత్రాల్లో వేరే కంపెనీ పేరు ఉండటం, సిబిల్ రికార్డుల్లో మరో కంపెనీ పేరు కనిపించడం గమనార్హంగా మారింది. బాధితుల వాదన ప్రకారం రూ.30 వేల లోన్ తీసుకున్నప్పటికీ, సిబిల్ రిపోర్ట్‌లో రూ.50 వేలుగా నమోదు అవుతోందని ఆరోపిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో బ్యాంకు రుణాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు చెబుతున్నారు.అగ్రిమెంట్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ, ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు జమ అవుతున్నదా లేదా అన్నది స్పష్టంగా తెలియడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.రిజిస్ట్రేషన్ ఛార్జీలు తీసుకుని, ఫైనాన్స్ సంస్థ పేరు ఆర్‌సీ బుక్‌లో నమోదు చేస్తామని చెప్పినా, వాస్తవానికి రిజిస్ట్రేషన్ జరగకపోవడం గమనించారని పేర్కొన్నారు. ఆర్‌సీ పుస్తకం పరిశీలిస్తే పాత ఫైనాన్స్ సంస్థ పేరు అలాగే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.బకాయిల పేరుతో గుర్తింపు కార్డులు లేకుండా కొందరు వ్యక్తులు కస్టమర్ల ఇళ్లకు వెళ్లి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఇంటి ముందు న్యూసెన్స్ సృష్టిస్తూ వాహనాలను ఎత్తుకెళు_న్నారని ఆరోపించారు.చట్టపరంగా సరైన నోటీసులు, అధికారిక అనుమతులు లేకుండా వాహనాలను స్వాధీనం చేసుకోవడం నేరమని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫైనాన్స్ తీసుకునే ముందు అగ్రిమెంట్ పత్రాలను పూర్తిగా చదవాలని, సిబిల్ రిపోర్ట్‌ను తనిఖీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు సర్పంచ్ వెంకట్ రెడ్డి



నారాయణపేట మార్చి 3 (విజన్ ఆంధ్ర) వేసవికాలంలోనీటి ఎద్దడి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుఅనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహ.అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహ.తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు



నిజామాబాద్ మార్చ్03:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ కి , మంగళవారం షేక్ అబ్దుల్ ఖైజర్ అనే వ్యక్తి ముస్తయిదుపురా నిజామాబాద్ లో తన ఇంటిలో గంజాయి కలిగి ఉండి ,అమ్ముతున్నాడని విశ్వసనీయమైన సమాచారం అందింది . ఈ సందర్భంగా నిర్వహించిన దాడు లలో షేక్ అబ్దుల్ ఖైజర్ ను 1.6 కేజీల గంజాయి తో అతని ఇంటిలో పట్టుకోవడం జరిగింది, అబ్దుల్ ఖైజర్ ను తదుపరి చర్యలకు కోర్టు లో హాజరు పరచనైనది,ఇట్టి దాడు ల లో నిజామాబాద్ సీఐ స్వప్న,ఎస్సై మల్లేష్,సిబ్బంది సునీల్, మోహన్సింగ్, పి. దారాసింగ్ రవి, షబ్బీర్, సంజయ్, ప్రభాకర్, సుచరిత పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్




సత్తుపల్లి,మార్చి 3(,విజన్ ఆంధ్ర) ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులు అందరి కి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోను సందర్శించి డిపో అభివృద్ధికై ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత తో పాటు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ముందున్న కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ముందుగా సత్తుపల్లి బస్టాండ్ పరిశీలించారు. డిపో అత్యధిక ఆదాయం సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు. పలువురు కండక్టర్ల తో ఆయన మాట్లాడుతూ వారు విధులు నిర్వహించే రూట్లలో వస్తున్న ఆదాయంపై ఆయన చర్చించారు. అదేవిధంగా గ్యారేజీలని బస్సులను పరిశీలించారు. నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా గ్యారేజీ లోని ఉద్యోగులతో సమావేశమై ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సందర్భంగా ఉద్యోగులను కోరారు. అనంతరం హెయిర్ బస్ ఓనర్ ల తో సమావేశం ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రీజియన్ పరిధిలో అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఖమ్మం రీజనల్ ఆఫీస్ సిఐ శ్రీనివాస్, ఎం ఎఫ్ చక్రవర్తి, డిపో ఏడీసీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాతావరణ సమతుల్యతకు వన్యప్రాణులు అవసరం

## జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్

## ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం



వాతావరణ సమతుల్యతకు వన్యప్రాణులు ఎంతో అవసరమని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణతో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. అడవులు వన్యప్రాణుల రక్షణకు ప్రజలు తమతో కలిసి రావాలని కోరారు. అటవీశాఖ తరఫున వన్యప్రాణుల సంరక్షణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం మాణిక్ గూడా అర్బన్ పార్క్ లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.హోలీ వేడుకలుజిల్లా అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో హోలీ వేడుకలు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిఎఫ్ఒ కుటుంబ సభ్యులతో కలిసి, సిబ్బందితో నిర్వహించుకున్న వేడుకల్లో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండగ ప్రతి కుటుంబంలో సంతోషాలు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్ కులకర్ణి, ఝూన్సీ రాణి, సెక్షన్ అధికారులు మహేందర్, సాయిచరణ్, సతీష్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

# పేట మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకుఘనంగాసన్మానం

## భాజాపాశ్రేణులకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్



ఊట్కూర్, మార్చి 3 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతాసత్య యాదవ్ ను ఊట్కూర్ మండల భాజపా శ్రేణులు మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు.బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్ రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి విజయ్ కుమార్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ లఆధ్వర్యంలో చైర్ పర్సన్ ను కలవగా పార్టీ శ్రేణులకు చైర్ పర్సన్ శ్వేతా సత్య యాదవ్ హోలీ పండుగ శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా సత్య యాదవ్ మాట్లాడుతూ నారాయణపేట మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి చేసేందుకు తనకు పట్టం కట్టారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎంపీ నిధులు తీసుకువచ్చి నారాయణపేట పట్టణ అభివృద్ధికి శక్తివంచనలేకుండాకృషి చేస్తానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ ఉప సర్పంచ్ రమేష్,జిల్లా వాణిజ్య కన్వీనర్ కృష్ణయ్య గౌడ్,మాజీ ఎంపిటిసిహన్మంతు జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కొండన్ గోపాల్ మాజీ మండల అధ్యక్షులు రమేష్, వార్డు సభ్యుడు అశోక్ గౌడ్, నాయకులు కార్యకర్తలు గొల్ల శ్రీకాంత్, బాలాంజనేయులు, రోషనప్ప, రాజారెడ్డి, మహేష్, రారా కృష్ణ, అనిల్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు. పేట మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను సన్మానిస్తున్న బిజెపి శ్రేణులు.

# నేటికీ కూడా మారని పద్ధతులు లోకులుబికాకులు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 3అనాది నుండి వస్తున్న ఆచారాలనునమ్ముకుంటూ ఇంకా కొంతమంది కాలం గడుపుతున్న రోజులు కంప్యూటర్ టెక్నాలజీ వచ్చిన మారని వైనంపుకార్ల పండుగడ ఒక అమాయక కాకి కథలోకులు కాకులు మాటలే మనల్ని ముద్ర వేస్తాయి!ఒక వూరులో ఒక పెంకుటింటి అరుగు పై కూర్చుని తీపి బూందీ తింటున్నాడో పిల్లవాడు. పొట్లంలో ఉన్నవి తినేసి ఖాళీ పొట్లం ఉండ చుట్టి విసిరేశాడు. దానిని చూసిన ఒక కాకి రివ్వున వచ్చి ఆ కాగితపు ఉండను ముక్కున కరుచుకుని వెళ్లి ఒక గోడపై వాలింది. కాళ్లతో పొట్లాన్ని నొక్కిపట్టి ముక్కుతో విప్పింది. ఆశగా చూసింది. రెండు మిఠాయి పలుకులుమిగిలిఉన్నాయి.ఆనందంతో తింటున్న కాకి కళ్ళు పెద్దవయ్యాయి. అయితే.. అదే కాగితంలో బూరె తింటున్న కాకి చిత్రం ఒకటి చక్కగా గీసి ఉంది. అప్పుడు ఆ కాకి ఆశగా బొమ్మ కాకి నోట్లో వున్న బూరెను లాగింది. అది రాలేదు.మరోసారి ప్రయత్నించింది అమాయకంగా. దాని వాడి ముక్కు తగిలి కాకి చిత్రం కన్ను దగ్గర చిరిగింది. అప్పుడు ఇది నిజమైన బూరె కాదని తెలుసుకున్న కాకి నిరాశగా పొట్లం వదిలి ఎగిరిపోయింది.ఇదంతా ఆ గోడ పక్కన చెట్టు మీదున్న ఇంకో కాకి చూసింది. ఎగిరిపోయినకాకితెలివితక్కువతానానికి నవ్వుకుంది. ఇంతలో అక్కడికి వచ్చి వాలిన మరో కాకి ఆ నవ్వుకి కారణం అడిగింది కుతూహలంగా..మొదటకాకివెర్రిబాగులతనాన్ని వర్ణించింది రెండో కాకి. ఉత్తుత్తి బూరె కోసం కాకి పాట్లు తలుచుకుని మళ్ళీ నవ్వింది. మూడో కాకి ఈ విషయం ఇంకో కాకికి చెప్పింది.అయినా కాకి నోట్లో బూరెను లాక్కోవడం తప్పు కదా' అంటూ ముగించింది. తన వర్ణనలో 'ఇది నిజం కాకి కాదు కాగితంలో కాకి చిత్రం' అనే విషయం చేర్చలేదు. ఈ కాకి తన గూటికి చేరినప్పుడు తోటి కాకులతో ఈ సంఘటనను పంచుకుంది. 'తోటి కాకి నోట్లో బూరె ముక్క కోసం దాని కళ్ళు పొడిచిందట కూడానూ' అంటూ మరో మాట చేర్చింది. ఈ కాకులు అన్ని ఎగిరి పక్క చెట్లకు వెళ్ళినప్పుడు కనబడిన కాకులతో ఈ విషయమేచెప్పుకున్నాయి.వాటిలో ఓ కాకి అయితే 'కాకి కన్ను పొడిస్తే.. పాపం.. రక్తం కారిందట కూడానూ' అంటూ అత్యుత్సాహం ప్రదర్శించింది. మరో కాకి ఇంకా కొంచెం ముందుకెళ్లి 'ఆ గోడపై రక్తపు చారికలు చూసాను' అంటూ వాపోయింది. మరో కాకి 'నేను ఆపడానికి ప్రయత్నిస్తే నన్ను కూడా గాయపరచబోయింది' అంటూ చెప్పుకుని సానుభూతి పొందింది.అలా అలా మాట మారుతూ కాకులన్నీ కలిసి మొదటి కాకిని రౌడి కాకిగా ముద్రవేశాయి. దానికి దూరంగా ఉండాలని తీర్మానించాయి.ఇవేమీ ఎరుగని మొదట కాకి సాయంత్రం తన గూటికి చేరుకుని తోటి కాకులను స్నేహంగా చూసింది.అప్పటిదాకా గుసగుసలాడుకున్న కాకులు చప్పున మాటలు ఆపి మూగ భావంగా తలలు తిప్పుకున్నాయి.కాకికి ఏమి అర్థంకాలేదు. రెండు రోజులుగా అన్ని కాకులు వెలివేసినట్టుగా దూరంగా మసులు తున్నాయి. తన తప్పు ఏమిటో తెలియక అది తల్లడిల్లింది.ఒక్కోసారి అంతే.. మన ప్రమేయం ఏమి లేకుండానే మనని సమాజం చెడ్డ వాళ్ళని చేసేస్తుంది. నీలాప నిందలు, పుకార్లమయం ఈ లోకం. మన మనసు మన తప్పు లేదని నిజాయితీగా జవాబు ఇస్తే బాధ పడక్కర్లేదు. సంతోషంగా కాలం గడపగలిగే మిత్రుడిని ఒక్కరిని ఎంచుకోండి చాలు. అలాంటి వందల మంది నీకేలా.." అంటూ ఓదార్చింది కొమ్మమీద ఒక కోయిలమ్మ.."నిజం ఆకాశం లాంటిదిడ మబ్బులు కప్పినా అది మారదు.మన హృదయం స్వచ్ఛమైతే పుకార్లు మనని తాకవు.సంతోషంగా జీవించగలిగే ఒక నిజమైన మిత్రుడు చాలుడవందల లోకులు అవసరం లేదు."అందుకే.. లోకులు కాకులు అన్న సూక్తి ఊరికినే రాలేదు క

# తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## నివాసం లో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 03, (విజన్ ఆంధ్ర) తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మావల నివాసంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రంగులు పూసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులుపాల్గొని సోదర భావాన్ని, సామరస్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపూరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కోతపల్లి స్వప్న అడెల్లు, పరమకుశం వెంకటేష్, భూమేష్, కాడె దినేష్ ,అంబడి అక్షయ్, తురాటి గంగన్న, అంబడి నరేష్, డొగ్గలి ప్రవీణ్, నవీన్, సంతోష్ తదితరులు ఉన్నారు. ప్రతీ ఒక్కరు ఆనందంగా ఈ రంగుల హోలీ జరిపుకోవాలని పండుగ స్ఫూర్తిని పాటించి, సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# కరీంనగర్ డిప్యూటీ మేయర్ ఘనంగా భగత్ నగర్ లో హోలీ సంబరాలు



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 03 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ భగత్నగర్ లో హోలీ సంబరాలు అంబరాన్ని అందించేలా డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో మంగళ వారం భగత్‌నగర్‌లో హోలీ సంబరాలు డివిజన్ ప్రజలతో డాడీ డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆ ఉత్సాహంగా వేడుకలుభగత్‌నగర్‌లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో వేడుకలు డివిజన్ ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ రావు కార్యాలయం ముందు హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. సంగీతం, నృత్యాలతో ప్రాంగణం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ.... హోలీ అనేది ఆనందం, ఐక్యతకు ప్రతీక. మన మధ్య ఉన్న విభేదాలను మరిచి అందరూ కలిసికట్టుగా జరుపుకునే పండుగ ఇది. రంగులు మన జీవితాల్లో సంతోషాన్ని, కొత్త ఆశలను నింపుతాయి. సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు హోలీ వంటి పండుగలు ఎంతో అవసరం అని తెలిపారు.అలాగే ప్రజలు హోలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపుకోవాలని, ఇతరులకు అసౌకర్యం కలగకుండా ఆనందాన్ని పంచుకోవాలని డిప్యూటీ మేయర్ సునీల్ రావు సూచించారు.

# కేంద్రాలకు విద్యుత్ వెలుగులు ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు: ఎస్ఈ ఉత్తమ్ జాడే వెల్లడి




పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేని అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు . ఇప్పటివరకు 80 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను గుర్తించి, కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు . అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్, ఇతర సదుపాయాలు వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయని ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ–స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు.విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ తెలిపారు.

# ఘనంగా హోలీ సంబరాలు



నారాయణపేట మార్చ్ 3 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని మంగళవారం శాసనపల్లి రోడ్లో హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు రంగులతో సందడి చేశారు నీటి పిచ్చికారులతో చిన్నారులు రంగులుకలర్లతో ఒకరిపై ఒకరు వేసుకుంటూ ఆనందంగా కేధింతలు కొడుతూ ఆనందంగా ఉన్నారు గ్రామ వీధులు రంగుల మయంగా మారి పండగ వాతావరణం నెలకొన్నది పిల్లల కోలహాలాన్ని పెద్దలు సైతం చూసి ఆనందం వ్యక్తం చేశారుహోలీ, హిందువుల రంగుల పండుగ, వసంతకాలం రాకకు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఫాల్గుణ పౌర్ణమి నాడు (సాధారణంగా మార్చిలో) జరుపుకునే ఈ పండుగలో, ప్రజలు హోలికా దహనం చేసి, మరుసటి రోజు గులాల్ రంగులు చల్లుకుంటూ, రాధాకృష్ణుల ప్రేమను స్మరించుకుంటూ సంతోషంగా రంగులతో వేడుక చేసుకుంటారు. ఇది రెండు రోజుల పండుగ. మొదటి రోజు రాత్రి 'హోలికా దహనం' (చెడును కాల్చివేయడం), రెండో రోజు 'రంగుల హోలీ' జరుపుకుంటారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కలెక్టర్ కుష్బూ గుప్త



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 3 విజన్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పుష్ప గుప్తా అధికారులను ఆదేశించారు . మంగళవారంరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సచివాలయం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ కుష్బు గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" అమలుపై జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లాలో చేపట్టే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు

## జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో దారుణ ఘటన

### ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న మాజీమంత్రి

మహబూబ్‌నగర్,మార్చి3: జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దారుణమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మార్చురీ గదిలో మృతదేహాన్న కుక్క పీక్కుతినడం వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఆసుపత్రిలో అడుగడుగునా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ,వంద పడకల ఆసుపత్రిని,నూతనంగా నిర్మించిన మార్చురీ బిల్డింగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చురీ గదిలో ఫ్రీజర్లు లేవని, మృతదేహాలను స్ట్రెచర్ పై కాకుండా నేలపై పెట్టడం దురదృష్టకరమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను పట్టించు కోవడం లేదని వెల్లడించారు. కనీస సౌకర్యాలు కల్పించక హాస్పిటళ్లు దీనావస్థకు చేరుకుంటున్నాయని వివరించారు. వసతులు లేవు. మందులు లేవని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటళ్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, కొత్త హాస్పిటల్స్ నిర్మించాం.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని వెల్లడించారు. పాత రోజులు తెస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందన్నారు. కొత్త హాస్పిటల్‌లో 2024 జూన్ లోనే మార్చురీ బిల్డింగ్ పూర్తి అయినా వాడుకోలేదని పేర్కొన్నారు.మార్చురీని ఎందుకు మార్చలేదని, పాత దాంట్లో ఫ్రీజర్,స్ట్రెచర్ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలన గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, జడ్చర్లలో స్థలాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పీక్కతిన్న కుక్క

-- ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
-- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి లక్ష్మారెడ్డి
-- ఆసుపత్రిని సందర్శించిన వైద్య కుటుంబ విభాగం కమిషనర్ అజయ్ కుమార్
-- సూపరింటెండెంట్, ముగ్గురు వైద్య సిబ్బంది పై సస్పెన్షన్ వేటు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 3 విజన్ ఆంధ్ర జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో శవాన్ని పీక్కుతిన్న కుక్క విషాదకర ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆసుపత్రి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈ ఘటనపై విచారణకు వైద్య కుటుంబ కమిషనర్ అజయ్ కుమార్ ను పంపించారు. ఈ ఘటనపై స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ ఆసుపత్రి సూపరిండెంట్ పై మరో ముగ్గురు ఆసుపత్రి సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసింది.జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జడ్చర్ల పట్టణంలో 30 పడగల ఆసుపత్రికి బదులుగా 100 పడగల ఆసుపత్రిని పూర్తిస్థాయి ఏర్పాట్లతో నిర్మాణం చేసి సంబంధిత శాఖకు అలాట్మెంట్ చేసిన ఇప్పటివరకు ఈ ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ ఘటన సోమవారం రాత్రి వెలుగు చూసింది. ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచిన శవాన్ని కుక్కలు పీక్కుతున్న దృశ్యాలు స్థానికులను షాక్కు గురిచేశాయి. మార్చురీ గది తలుపులు సక్రమంగా మూయకపోవడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల కుక్కలు లోపలికి చొరబడి శవాన్ని తిన్నాయి. వివరాల్లోకెళ్తే.. జడ్చర్ల మండల పరిధిలోని నాగసాల గ్రామానికి చెందిన పోలే భీమేష్ (32)శనివారం ఉదయం ఇంట్లో నుండి బహిర్భూమి కొరకు అని వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన లాభం లేకపోయింది. సోమవారం ఉదయం నాగసాల గ్రామం చెరువులో భీమేష్ మృతదేహం నీటిపై తేలుతూ కనబడడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని చెరువు నుండి బయటకు తీసి జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మార్చురీలో భీమేష్ మృతదేహాన్ని ఉంచి, గది సక్రమంగా తలుపులు మూయకపోవడంతో కుక్కలు లోనికి వెళ్లి భీమేష్ మృతదేహాన్ని పీక్కుతిన్నాయి. ఈ ఘటనను కుటుంబ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించ లేదు, తిరిగి బాధితుల పైనే విరుచుకుపడడం విడ్డూరం ,సంఘటనను ప్రశ్నించిన వారిపైనే విరుచుకుపడుతూ ఇది పెద్ద విషయం కాదు అన్నట్లుగా వ్యవహరించడం ప్రజల్లో మరింత ఆగ్రహానికి గురి చేస్తుంది. మనిషి చనిపోయాక కనీస గౌరవం ఇవ్వపోవడం మానవత్వానికే మచ్చ“ అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్చురీ గదికి భద్రతా సిబ్బంది లేరా? సీసీ కెమెరాలు పనిచేయడం లేదా? ఆసుపత్రి అధికారుల బాధ్యత ఎక్కడ? ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి నిర్లక్ష్యం వెలుగులోకి రావడం ఇదే మొదటిసారి కాదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని మండిపడ్డారు. ఆస్పత్రిలో ఉన్న స్ట్రక్చర్లు ఎక్కడికెళ్లాయి ఫ్రిడ్జ్ లు ఎక్కడికి పోయాయి ఆసుపత్రి మెయింటెనెన్స్ ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి ఘటన ఎక్కడ జరగలేదని జడ్చర్ల సంఘటన దేశవ్యాప్తంగా వైరల్ గా మారిందని అన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవడమే ప్రభుత్వం పని చేయాల్సింది చేయక సిబ్బందిపై ప్రతాపం చూపడం సరికాదన్నారు. స్వయంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇన్చార్జి జిల్లాలోనే ఇలా జరుగితే ఎలా అని ప్రశ్నించారు.మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న జిల్లాలోనే, ఆయన శాఖకు సంబంధించిన ఆసుపత్రిలోనే ఇంత దారుణమైన ఘటన జరగడం ఏంటని.. ఈ ఘటనకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఇప్పటికైనా నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీని ప్రారంభించి.. సరైన వసతులు కల్పించి, అనంతరం ఆయన గౌరవం దక్కేలా చూడాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారుఈ ఘటనపై రాష్ట్ర వైద్య కుటుంబ కమిషనర్ అజయ్ కుమార్ జడ్చర్ల ఆసుపత్రికి సందర్శించి ఈ ఘటనపై ఆరా తీశారు.

# ఖమేని మృతి పై ఇన్స్ స్టాగ్రాంలో పోస్ట్ పెట్టిన యువకుడిపై ముస్లింల యువకుల దాడి

### -- టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆందోళన చేపట్టిన బిజెపి , బీసీ సంఘాల ప్రతినిధులు




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 3 విజన్ ఆంధ్ర అమెరికా ,ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేని మృతి చెందిన ఘటనపై సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టు పెట్టిన సంతోష్ అనే యువకుడిపై మహబూబ్నగర్ పట్టణంలో రెండు రోజుల క్రితం ముస్లిం సామాజిక వర్గానికి చెందిన దాదాపు 20 యువకులు దాడి చేసిన ఘటనను నిరసిస్తూ మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు బిజెపి ,బీసీ సంఘాల ప్రతినిధులు బాధితులతో కలిసి ఆందోళన చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్పొరేటర్లు పాండురంగారెడ్డి ,భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. సంబంధంలేని వ్యక్తులు శాంతియుతంగా ఉన్న ప్రాంతాలలో అలజడి సృష్టించేందుకు చేస్తున్న మత ఛాందస్తవాదులను అదుపు చేయాలని, కుల మతాల మధ్య అల్లర్లు చేస్తున్న యువకులపై దేశద్రోహం కే సు నమోదు చేసి పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంతోష్ అనే యువకుడు ఇన్స్టాగ్రామ్ లో ఒక దేశ అధ్యక్షుడు మృతి చెందిన ఘటనపై స్పందిస్తూ వ్యక్తిగతంగా తన ఖాతాలోని పోస్ట్ చేసి దానిని వైరల్ గా మార్చి సోషల్ మీడియాలో నీ గ్రూపులకు షేర్ చేసి దాడి చేసేందుకు ఎత్నించి సంతోషం హతమార్చేందుకు పాల్పడ్డ వారందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో అన్ని మతాలు అన్ని కులాలు ప్రజలంతా సమానంగా ఉండి సుఖశాంతులతో ఉంటున్న సమయంలో ఇలాంటి ఘటనలు మనుషుల మధ్య అగాధాలను సృష్టిస్తాయని అన్నారు. ఘటనకు పాల్పడ్డ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని రంజాన్ మాసం సందర్భంగా వారికి వెసులుబాటు కల్పించడం ఏంటని ప్రశ్నించారు. అదే హిందువులు పండుగల సమయంలో దేవాలయానికి వెళ్తొస్తామని అంటే ఇలాంటి వెసులుబాటు కలిగిస్తారా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడ్డ యువకుల అందరిని అరెస్టు చేసి చట్టపరమైన శిక్షలు పడేలా పోలీసులు పని చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంతోష్ కు మద్దతుగా అన్ని ధార్మిక సంఘాలు బీసీ సంఘాలు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీసీ సంఘం అధ్యక్షుడు మెట్టు కాడి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ. సంబంధం లేని సంఘటనపై దేశంగానే దేశం లో జరిగిన ఘటనపై వ్యక్తిగత అభిప్రాయం తెలిపిన వ్యక్తిపై ముస్లిం సామాజిక వర్గానికి చెందిన యువకులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. చిన్న చిన్న సంఘటనలే రేపు తిను ప్రమాదానికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడికి పైబడిన యువకులందరిపై 307 సెక్షన్ తోపాటు దేశద్రోహం కేసు నమోదు చేసి భవిష్యత్తులో మరే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కూడా ఇలాంటి ఘటన పాల్పడకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్ దాడుల నేపథ్యంలో టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఒమాన్ శాఖ అత్యవసర సమావేశం




జన్నారం, మార్చ్ 03 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఇరాన్ దాడుల పరిణామాలతో ఇక్కడ పనిచేస్తున్న తెలంగాణ కార్మికులు వారి కుటుంబా లు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో మంగళవారం రోజున తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఒమాన్ శాఖ ఆధ్వర్యంలో అత్య వసర సమావేశం నిర్వహించామని గల్ఫ్ నాయ కులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, కొంతమంది కార్మికులు తెలియక ప్రస్తుత పరిస్థితులను వీడియోల రూపంలో చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం గల్ఫ్ దేశాల కఠిన చట్టాల ప్రకారం తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని అన్నారు. అలాంటి చర్యలు వ్యక్తిగత భద్రతకే కాకుండా ఇతర కార్మికుల భద్రతకూ ము ప్పు కలిగించే అవకాశముందని వారన్నారు. కార్మి కులంతా ఆయా దేశాల ప్రభుత్వాలు విడుదల చే స్తున్న అధికారిక గైడ్‌లైన్స్‌ను మాత్రమే అనుసరిం చాలని, అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారిం చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విదేశాల్లో పనిచేస్తు న్న కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఎప్పటి కప్పుడు ఫోన్ ద్వారా మాట్లాడి తమ క్షేమ సమా చారాన్ని తెలియజేయాలని కోరారు. కుటుంబ సభ్యులకు సమాచారం లేకపోతే మరింత ఆందో ళనకు గురవుతారని, అందువల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండేలా మనం నిరంతరం సమాచారం అందించడం ప్రతి కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సెలవులపై స్వదేశానికి వెళ్లే కార్మికులు ఫ్లైట్ రద్దు కావడం వల్ల టికెట్ల విషయంలో కొంత ఆందోళన ఉన్నప్పటికీ ఎవరు ఆందోళన చెందవద్ద ని అన్నారు. ఎయిర్ లైన్స్ విమానాల పునరుద్ధ రణ ప్రకటన వచ్చినంక మీ టికెట్స్ రీ షెడ్యూల్ వి షయంలో ఎయిర్ లైన్స్ తో మాట్లాడి సహకరిస్తా మని తెలిపారు. అనంతరం టిజి డబ్ల్యు డబ్ల్యు సి రాష్ట్ర కార్యదర్శి పాలాజీ శ్రీనివాసు మాట్లాడు తూ, ఒమాన్ ప్రభుత్వం మరియు సంబంధిత అ ధికార యంత్రాంగం సోషల్ మీడియా వేదికల ద్వా రా విడుదల చేసిన సూచనలు, గైడ్‌లైన్స్‌ను స మగ్రంగా సమీక్షించి, వాటిని ఒమాన్ శాఖ కోఆర్డినే టర్లు మరియు కార్మికులకు ఇప్పటికే తెలియజే సినట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు ప్రభుత్వ ఆదే శాలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఒమాన్‌లోని తెలంగాణ కార్మికులు ఎటు వంటి అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్నా టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఒమాన్ శాఖ సభ్యులను వెం టనే సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే మ స్కట్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పా టు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు 968 80071234,968 98292270 కు సంప్రదించి అవసరమైన స హాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాన్ శాఖ అధ్యక్షులు జావుదాల సత్త న్న, మస్కట్ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు, తదితర కోఆర్డినేటర్లు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# నా ప్లాట్ ముందర ఉన్న డి.టి.ఆర్. వేరే చోటికి మార్చండి


### ఆర్మీ జవాన్ ముండే సచిన్ వేడుకోలు....



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 03, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక ప్రెస్ క్లబ్ లో ఒక ఆర్మీ జవాన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ....ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక...విద్యా నగర్ లో...గత 4 సంవత్సరాల క్రితం బ్యాంకు నుండి లోన్ తీసుకొని ప్లాట్ కొనుగోలు చేశానని...ఎన్నో ఆశలతో ఇల్లు కట్టుకుందామని డ్యూటీ కి ఒక నెల రోజుల సెలవుపై ఫిబ్రవరి 5 తేదీన ఇచ్చోడ కు వచ్చానని...తీరా ప్లాట్ దగ్గరికి వెళ్లి చూసేసరికి...ప్లాట్ ముందు విద్యుత్ శాఖ అధికారులు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ...పిల్లర్ ఏర్పాటు చేసి డి.టి.ఆర్.ఫిట్ చేశారని...నేను సమీపంలో ఉన్న కాలనీ వాసులను విచారించగా...మీకు లో వోల్టేజి వస్తుందని...విద్యుత్ శాఖ వారు.. కాలనీ లోని 18 మంది దగ్గర నుండి 10000 చొప్పున 180000 తీసుకుని.. కొత్త డి.టి.ఆర్.ఫిట్ చేశారని తెలిపారని.....ఆ డి.టి.ఆర్. నా ప్లాట్ ముందర పిల్లర్ పై .ఫిట్ చేశారని ....నా ప్లాట్ దగ్గర ఇల్లు లేవని లో వోల్టేజి ఎలా వస్తుందని... ఇదే విషయం స్థానిక ఇంచార్జి ఏ. ఈ. జాదవ్ రాజు ని కలిసి వివరించగా ఆయన దురుసుగా మాట్లాడినట్లు ...ఆవేదన వ్యక్తం చేశాడు...అనంతరం కలెక్టరేట్ లో జరిగిన జిల్లా ఉన్నతాధికారుల గ్రీవెన్స్ లో 16/02/2026 వినతి పత్రం ఇవ్వగా ...కలెక్టర్ స్పందించి అక్కడ ఉన్న విద్యుత్ శాఖ ఆదిలాబాద్ ఎస్. ఈ .ఆఫీసు ఏ.డి కి నా పిర్యాదు సిఫార్సు చేయడం జరిగింది...ఆయన 2 రోజులలో మా విద్యుత్ శాఖ అధికారులు వచ్చి ఎంక్వైరీ కి వస్తారని చెప్పడం జరిగిందని..అదే రోజు జిల్లా ఉన్నత విద్యుత్ శాఖ అధికారి ఎస్. ఈ.ని కూడా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని...15 రోజులవుతున్న ఈరోజు వరకు ఏ ఒక్క విద్యుత్ అధికారి వచ్చి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని...ఒకరోజు ఇచ్చోడ ఇంచార్జి ఏ. ఈ.....విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఒక వ్యక్తి ని నా ప్లాట్ వద్దకు ,డి. టి.ఆర్.వేసిన చోటకు పంపి.. డి టి ఆర్ వేరే చోటికి మార్చాలంటే 1 లక్ష రూపాయల ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందని ... నా అనుమతి లేకుండా వేసిన డి.టీ.ఆర్.ను వేరే చోటికి మార్చాలంటే 1 లక్ష రూపాయలు నేను ఎక్కడి నుండి తెచ్చి ఇవ్వాలని.... ఏకపక్ష ధోరణితో వెళుతున్న... ఇన్చార్జి ఏ. ఇ. రాజు గారి పై చర్యలు తీసుకోవాలని .... దేశానికి సేవ చేస్తున్న నాలాంటి వారికి ఇంత ఇబ్బందులు అవుతున్నప్పుడు.. సామాన్య ప్రజలకు ఎంత ఇబ్బంది అవుతుంది....వారికి న్యాయం జరగడం ఎలా.... నాకు మార్చి 7 తేదీ వరకు మాత్రమే సెలవులు ఉండడం తో నేను చాలా మానసిక ఒత్తిడికి గురి అవుతున్నానని...అందుకే ఈరోజు ఆదిలాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగిందని...ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని ... ఆర్మీ జవాన్ ముండే సచిన్ ఆవేదన వ్యక్తం చేశాడు..

# కులమతాలకు,మతసామరస్యానికి ప్రతీక హోలీ

### (కౌన్సిలర్ ఉమా ఆంజన్ గౌడ్



కోదాడ,మార్చి03 (విజన్ ఆంధ్ర): హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం కుల,మతాలకు అతీతంగా చిన్నా,పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హోలీ పండుగ అని 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజీవ్ నగర్ వీధిలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారింగుల ఉమా అంజన్ గౌడ్ మాట్లాడుతూ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి హోలీ పండుగని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు చల్లుకుంటారని అన్నారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలతో పాటు ఆనందాలు వెల్లివిరియాలని కోరారు. ఈ పండుగను ప్రజలు పువ్వులతో,రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఇలా రంగులు,పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ,సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారని అన్నారు. హోలీ పండుగ సహజమైన రంగులతో జరుపుకోవాలని అన్నారు. హోలీ అనంతరం స్నానాలకు బావుల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైన ప్రాంతాలలోని స్నానాలు ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా యూత్ అధ్యక్షులు కొలిపాక రాజేష్, చలిగంటి ఉపేందర్, మిరియాల సైదులు, ఎర్రంశెట్టి రవీందర్, గోపి, కార్తీక్, సత్తార్, శ్రీకాంత్, మనోజ్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా యాదవ ఎంప్లాయిస్ సొసైటీ కి చెందిన క్యాలెండర్ ఆవిష్కరణ



అమరావతి/కడప, మార్చి 3 (విజన్ ఆంధ్ర) ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ కి చెందిన 2026 సం,, క్యాలెండర్ ను రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా అమరావతిలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా పల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో అంకితభావంతో కృషిచేసి యాదవ ఉద్యోగుల ఉన్నతికి కట్టుబడి పని చేయాలని ఆయన ఆకాంక్షించారు అదేవిధంగా అమరావతి లో ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ భవన నిర్మాణం కోసం 30 సెంట్లు భూమిని కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులకు యాదవ ఎంప్లాయిస్ సొసైటీ వారు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యాదవ ఫౌండర్, మరియు రాష్ట్ర అధ్యక్షులు దామిన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి కావేటి రమేష్ యాదవ్, సెక్రటరీలు ఎంప్లాయిస్, డాక్టర్ బి అప్పారావు, రాఘవరావు, వివిధ శాఖల ఉద్యోగులు, షణ్ముఖరావు, భాస్కర్, రజనీకాంత్ లక్ష్మణ్ కుమార్ రమేష్ రామకృష్ణ ఈశ్వర్ మరియు స్టేట్ యాదవ టీం సభ్యులు పాల్గొన్నారు

# దిలీప్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన డిసిసి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

కాశి నాయన, మార్చి 3 (విజన్ ఆంధ్ర) దిలీప్ హత్య అత్యంత దారుణం, పాశవికమని డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన దిలీప్ అను యువకుడు మరణించిన విషయం తెలిసిన వెంటనే కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మాంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి యొక్క గ్రామానికి వెళ్లి దిలీప్ మృత దేహాన్ని పరిశీలించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దిలీప్ పై అత్యంత దారుణంగా, కిరాతకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి అతని మరణానికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని ఆయన అన్నారు దిలీప్ మరణం కలిసివేసిందని ఒక అమాయక యువకుడిపై ఈ విధమైన దారుణానికి ఒడిగట్టడం మానవత్వానికి ఒక మచ్చ లాంటిదని ఆయన అన్నారు ఈ అమానుష ఘటనకు పాల్పడిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసు అధికారులను కోరారు ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి బాధ్యులు డా ,, రాజశేఖర్, యువ నాయకుడు చెరుకూరి రవి, కలసపాడు మండల నాయకుడు పామూరి బాలిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, దుగ్గిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు



# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగు

### విశాఖకు తిరిగి ఐబిఎం రాక: డోలా

అమరావతి,మార్చి3: వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన కంపెనీలన్నీ నేడు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో మళ్లీ తిరిగొస్తున్నాయని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. పారిశ్రామికాభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీ ఐబీఎం.. విశాఖలో మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. రానున్న మూడేళ్లలో ఆ సంస్థ రూ.322 కోట్ల విలువైన ఐటీ ఉత్పత్తులను ఎగుమతి చేయనుందని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. నాడు కమీషన్ల కక్కుర్తితో జగన్ అండ్ కో రాష్ట్రంలోని పరిశ్రమలను తరిమేసి యువతను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని చెప్పారు

# జనసేన మెంబర్ షిప్ డ్రైవ్...




కాకినాడ,: జనసేన .. జనం కోసమే పార్టీ అన్నది పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నినాదం. పార్టీ పెట్టి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు పవన్. ఎంత కూటమిలో ఉన్నప్పటికీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉందన్న సత్యాన్ని గుర్తించిన పవన్.. ఆదిశగా శరవేగంగా అడుగులేస్తున్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు జనసేనాని శ్రీకారం చుట్టారు.కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు.ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది.పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవం తంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది. సిద్ధాంతాల ప్రచారం, గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న ఈ సభ్యత్వ డ్రైవ్‌ను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనుల్లో వేగం..

# ఏడాదిలో సేవలు ప్రారంభం

**ఏడాదిలో అందుబాటులోకి రానున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం**
**కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో డీపీఆర్..**
**త్వరలో ఆమోదం పొందే అవకాశం**
**3 కిలోమీటర్ల మేర రన్‌వే విస్తరణ..**
**ఆధునిక టెర్మినల్, కార్గో సౌకర్యాల నిర్మాణం**
**విమానాశ్రయానికి భూసేకరణ పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీ పెంచే లక్ష్యంతో మరో మూడు విమానాశ్రయాల ప్రతిపాదన**




వరంగల్ : తెలంగాణలో విమానయాన రంగం విస్తరణకు మార్గం సుగమం అవుతోంది. రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న మామునూరు ఎయిర్‌స్ట్రిప్‌ను పూర్తిస్థాయి వాణిజ్య విమానాశ్రయంగా మార్చి, ఏడాదిలోగా సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే దీనికి ఆమోదముద్ర లభించవచ్చని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించి, ఏడాదిలో పూర్తి చేయాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ప్రణాళికలు రచిస్తోంది. ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థల పెద్ద విమానాలు కూడా సులభంగా ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్‌వేను 3 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. దీంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో ప్యాసింజర్ టెర్మినల్, కార్గో సదుపాయం, పటిష్ఠమైన భద్రతా వ్యవస్థలు, విశాలమైన పార్కింగ్ వంటివి నిర్మించనున్నారు. ఈ విమానాశ్రయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. సుమారు 950 ఎకరాల భూమిని కేటాయించగా, అదనంగా మరో 253 ఎకరాలను సేకరించి ఏఏఐకి అప్పగించింది.ప్రస్తుతం తెలంగాణలో పౌర విమానయాన సేవలు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మాత్రమే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఎయిర్ కనెక్టివిటీని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మామునూరుతో పాటు రామగుండం, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కూడా విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే వరంగల్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. విమాన సేవలు ప్రారంభమైతే పారిశ్రామిక, ఐటీ సంస్థలు ఈ ప్రాంతానికి తరలివచ్చేందుకు ఆసక్తి చూపుతాయి. అదేవిధంగా రామప్ప ఆలయం, వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట వంటి చారిత్రక ప్రదేశాలకు దేశ, విదేశీ పర్యాటకుల రాక కూడా గణనీయంగా పెరుగుతుంది. తొలినాళ్లలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై వంటి ప్రధాన నగరాలకు చిన్న, మధ్యస్థాయి విమానాలతో సర్వీసులు నడిపే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఓరుగల్లు ప్రాంతం ఆర్థికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడం ఖాయమని భావిస్తున్నారు.

# రాజీనామానే బ్రహ్మాస్త్రం

అమరావతి, : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎమ్మెల్సీలు గుడ్ బై చెప్పారు. పార్టీకి రాజీనామా చేయడంతో పాటు పదవులను వదులుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారు న్యాయ పోరాటం చేయడం ప్రారంభించారు. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి మండలి చైర్మన్ కు ఏర్పడింది. అందుకే రాజీనామా చేసిన వారిని పిలిపించి వివరణ తీసుకుంటున్నారు మండలి చైర్మన్ మోసేన్ రాజు. నిన్ననే చైర్మన్ ను కలిసి వివరణ ఇచ్చారు జయ మంగళం వెంకటరమణ. ఈరోజు మిగతా ఎమ్మెల్సీలు సైతం చైర్మన్ ను కలిసి తమ వివరణ ఇచ్చారు. తప్పకుండా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం మండలి చైర్మన్ కు ఏర్పడింది.మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. ఓ నలుగురు రాజ్యసభ సభ్యులతో పాటు ఏడుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. రాజ్యసభ సభ్యుల రాజీనామాకు ఆమోదం లభించడం.. వారి స్థానంలో కొత్త వారి ఎన్నిక కూడా పూర్తయింది. కానీ ఎమ్మెల్సీల విషయంలో మాత్రం రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. ఎందుకంటే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఈ ఐదుగురి రాజీనామాను ఆమోదిస్తే ఈ పదవులన్నీ కూటమి ఖాతాలో చేరుతాయి. మండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ బలం కూడా పడిపోతుంది. దాదాపు ఏడాదిన్నరకు పైగా తొక్కి పెట్టారు రాజీనామాలను మండల చైర్మన్. కానీ ఇప్పుడు కోర్టు ఆదేశాలతో వారి వివరణ తీసుకుని ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి మండలి చైర్మన్ ది.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 30 మంది వరకు ఎమ్మెల్సీల బలం ఉంది. కూటమికి శాసనమండలిలో పదిమంది మాత్రమే సభ్యులు ఉన్నారు. ఈ ఆరుగురు రాజీనామాను ఆమోదిస్తే కూటమి ఖాతాల్లో చేరనున్నాయి. 20 పైగా బలం పెరిగే అవకాశం ఉంది. అయితే ఈ రాజీనామాలు ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీతో పాటు పదవులకు రాజీనామా చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు అనర్హత వేటు పడుతుందన్న భయంతోనే ఎక్కువమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. అయితే ఆ ఆరుగురు రాజీనామాల విషయంలో ఆమోదం లభించిన మరుక్షణం.. చాలామంది వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. 2028 వరకు మోసేన్ రాజు పదవీకాలం ఉంది. అందుకే వీలైనంత త్వరగా శాసనమండలిని హస్త గతం చేసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. కూటమి చైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం.. మరి కొంతమంది ఎమ్మెల్సీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఆర్టీసీ బస్సుల్లో తగ్గిన చార్జీలు



హైదరాబాద్, : వేసవికాలంలో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏసీ బస్సుల్లో టికెట్ల ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. మార్చి 1వ తేదీ నుంచి తగ్గించిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే సమ్మర్ మొదలుకావడంతో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉక్కబోత కూడా మొదలుకాబోతుంది. దీని వీటి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఏసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేందుకు హైదరాబాద్‌లో తిరిగే ఏసీ బస్సుల్లో టికెట్ల రేట్లను తగ్గించారు. దీంతో ప్రజలపై భారం తగ్గడంతో పాటు ఎండాకాలంలో హాయిగా ఏసీ బస్సు ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు. ఏయే బస్సుల్లో ఎంత తగ్గించారు.. తగ్గించిన తర్వాత ఛార్జీలు ఎలా ఉన్నాయి అనే విషయాలు తెలుసుకుందాం.గతంలో మెట్రో డీలక్స్ ఏసీ బస్సుల్లో ప్రతీ నాలుగు కిలోమీటర్లకు టికెట్ ఛార్జీ రూ.30గా ఉండేది. కానీ ఇప్పుడు రూ.25కి తగ్గింది. దీంతో ప్రతీ నాలుగు కిలోమీటర్ల ప్రయాణంపై రూ.5 మేర తగ్గింపు మార్చి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని టీజీఎస్ఆర్టీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో గతంలో నాలుగు కిలోమీటర్లకు రూ.35 చొప్పున ఉండగా.. ఇప్పుడు రూ.25కి తగ్గనుంది. ఏకంగా రూ.10 మేర తగ్గనుండటం ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. ఎండాకాలంతో పాటు ఏసీ బస్సుల్లో ఆక్సుపెన్సీ నిండుగా ఉండటం లేదు. ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆక్సుపెన్సీ ఉంటుంది. ధరలు ఎక్కువగా ఉంటాయనే కారణంతో కొంతమంది వెనకడుగు వేస్తున్నారు. ఛార్జీలను తగ్గిండచడం వల్ల ఆక్సుపెన్సీ పెరగడంతో పాటు సమ్మర్‌లో ప్రయాణికులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో టీజీఎస్ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.1 నుంచి 3 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలర్స్ బస్సుల్లో 0 నుంచి రూ.10 వరకు ఆదా కానుండగా.. ఈ-మెట్రో బస్సుల్లో 5 నుంచి రూ.10 తగ్గుతుంది. ఇక 4-15 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలక్స్‌లలో రూ.5 నుంచి రూ.10, ఈ-మెట్రో బస్సుల్లో రూ.10 నుంచి రూ.15 ఆదా అవుతుంది. ఇక 16 నుంచి 21 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలక్స్‌లలో రూ.10 నుంచి రూ.15, ఈ-మెట్రో బస్సులలో రూ.10 నుంచి రూ.15, 22-30 కిలోమీటర్ల ప్రయాణానికి మెట్రో డీలక్స్,ఈ మెట్రో ఏసీ బస్సుల్లో రూ.5 నుంచి రూ.10 వరకు ఆదా అవుతుంది. కాగా జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 275 మెట్రో డీలక్స్, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఛార్జీల తగ్గింపుతో నగర ప్రజలకు లబ్ది చేకూరనుంది.

# హార్మూజ్ జలసంధి మూసివేత

## ఎవరైనా వెళితే పేల్చేస్తాం

## ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం

టెహ్రాన్,మార్చి3 పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హోర్ముజ్ జలసంధి ని మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్.. ప్రపంచ ఇంధనానికి జీవనాడి వంటిది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదోవంతు రవాణా అవుతోంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయం అయినా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజ లాడిస్తుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంతటి కీలకమైన జలసంధి మూసుకుపోతే.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. కాగా.. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే హోర్ముజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. డేటా అండ్ అనలిటిక్స్ సంస్థ కెప్లర్ గణాంకాల ప్రకారం.. సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఇప్పటికే ఈ హోర్ముజ్ నుంచి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ తూర్పువైపున 60 ట్యాంకర్లు వేచిచూస్తున్నాయి. ఇదిలాఉంటే, ఫిబ్రవరి మధ్యలో సైనిక విన్యాసాల కోసం జలసంధిలో కొంతభాగాన్ని ఇరాన్ మూసివేయగా.. అప్పుడు చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.

# విరుచుకు పడుతున్న ఇరాన్

## బహ్రెయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం

టెహ్రాన్,మార్చి3: పశ్చిమాసియాలో తాజా ఘర్షణలు నాలుగో రోజుకు చేరాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బెస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టా÷-గగ్గ÷ట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది.

# రోజుకో మలుపు తిరుగుతున్న భూదాన్ ఉద్యమం

ఖమ్మం, , : కొన్ని రోజులుగా ఖమ్మం శివారు వెలుగుమట్లలోని వినోభా నవోదయ కాలనీ వార్తల్లో మార్మోగుతోంది. పదిహేను సంవత్సరాలకుపైగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లు, గుడిసెలను ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరించి రాత్రికి రాత్రే ఖాళీ చేయించడం సంచలనంగా మారుతోంది. అడ్డుకునేందుకు బాధితులు చేసిన నిరసన సైతం ఎలాంటి ప్రయోజనం ఇవ్వలేదు. ఈ చర్యపై అన్ని వర్గాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడా బాధితులకు తాము అండగా ఉన్నామని ప్రతిపక్షాలు ముందుకొస్తున్నాయి. బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. ఇంతకీ అసలేంటీ భూదాన్ భూముల వివాదం,దశాబ్దాల క్రితం ఆచార్య వినోబాభావే దేశవ్యాప్తంగా చేపట్టిన భూదాన్ ఉద్యమంతో స్ఫూర్తి పొందిన కొందరు దాతలు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సుమారు 31 నుంచి 60 ఎకరాల తమ భూమిని పేదలకు పంపిణీ చేయమని ప్రభుత్వానికి ఇచ్చారు. భూమి లేని నిరుపేదలకు ఒక గూడు దొరుకుతుందన్నది వారి ఆశయం. అయితే భూదాన్ బోర్డు పేరుతో స్థలం ఉన్నప్పటికీ అధికారికంగా ఎవరికీ ఈ స్థలంలో పట్టాలు కేటాయించలేదు. కాలక్రమేణా ఖమ్మం పట్టణం విస్తరించడం, నగరంలో కొత్త కలెక్టరేట్ కూడా ఈ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే నిర్మాణమవడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఏళ్ల క్రితం 'దానం'గా వచ్చిన భూమి ఇప్పుడు కోట్ల రూపాయల 'బిజినెస్'గా మారిపోయింది. 10 ఏళ్లకుపైగా 'వినోబా నవోదయ కాలనీ'పేరుతో సుమారు 600 నుంచి 1,000 కుటుంబాలు అక్కడ గుడిసెలు, రేకుల ఇళ్లు వేసుకుని నివసిస్తున్నాయి. వీరికి మున్సిపల్ అధికారులు నల్లా కనెక్షన్లు ఇచ్చారు, విద్యుత్ శాఖ మీటర్లు బిగించారు. అంతేకాదు, గత ఎన్నికల సందర్భంగా ఇక్కడ ఓట్లు కోరిన రాజకీయ నాయకులు వారికి పట్టాలు ఇస్తామనే హామీలు కూడా ఇచ్చారు. కానీ భూదాన్ బోర్డు నుంచి ఈ భూమి ఎవరికీ అధికారికంగా కేటాయించలేదనీ, కొందరు దళారులు నకిలీ పత్రాలతో ఇక్కడ పేదలను చేర్పించి లక్షల రూపాయలు వసూలు చేశారని ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల వాదన.ప్రస్తుత ఉద్రిక్తతలకు రెండు ప్రధాన కారణాలు.. భూదాన్ బోర్డు ఆస్తులను రక్షించడంలో విఫలమైతే అధికారులదే బాధ్యత అని హైకోర్టు ఘాటుగా స్పందించింది. దీంతో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగి స్థలం స్వాధీనం చేసుకోవాలనే చర్యలు చేపట్టింది. ఇది ఒకవైపు నుంచి వినిపిస్తున్న వాదన. ఈ భూమికి కేవలం 500 మీటర్ల దూరంలోనే కొత్త కలెక్టరేట్ నిర్మాణం జరగడంతో, ఇక్కడి భూమి విలువ ఎకరాకు ?10 కోట్లకుపైగా పెరిగింది. మొత్తం భూమి విలువ సుమారు రూ 250 నుంచి 300 కోట్లు కావడంతో అధికార యంత్రాంగం దీనిపై కన్నేసిందన్న విమర్శ రెండోది. ఈ వాదనలు ఇలా సాగుతున్న టైంలోనే ఈనెల 24న పెద్ద ఎత్తున ఆక్రమణల కూల్చివేత కార్యక్రమం జరిగింది. మూడు జిల్లాల నుంచి సుమారు 1,000 మందికి పైగా పోలీసుల పహారాలో, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాల సమక్షంలో డజన్ల కొద్దీ జెసిబిలతో ఇళ్లను నేలమట్టం చేశారు. మహిళలు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, కొందరు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడినా యంత్రాంగం వెనకడుగు వేయలేదు. "మా ఓట్లు తీసుకునేటప్పుడు ఈ భూమి ప్రభుత్వానిదని తెలీదా?" అని బాధితులు ప్రశ్నించారు.ఇప్పుడు పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంటోందా.. ఎన్నికలకు ముందు అన్నిపార్టీల వాళ్లూ తమకు పట్టాలిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికార పార్టీ నేతలు కానీ జిల్లా నుంచే మంత్రులైన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు మొహంచాటేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కేవలం ప్రభుత్వ భూమిని కాపాడుతున్నామని కాంగ్రెస్ చెబుతోంది. భూమాఫియా నుంచి భూదాన్ భూములను విడిపించడమే లక్ష్యంగా పేర్కొంటున్నారు. తమ హయాంలో ప్రభుత్వం కనీస వసతులు కల్పించగా, రేవంత్ సర్కారు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు కూల్చడం అమానుషమని బీఆరెస్, వామపక్షాలు విమర్శిస్తున్నాయి. కారణాలేమైనా దశాబ్దాలుగా అక్కడ బతుకుతున్న పేదల జీవితాలు ఒక్కరోజులో రోడ్డున పడ్డాయి. ఉన్నట్టుండి నివాసాలు కూల్చేసి తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లలో వసతి కల్పించిన ప్రభుత్వం వారికి శాశ్వత ప్రత్యామ్నాయం మాత్రం చూపలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. నేటి రియల్ ఎస్టేట్ భూమ్‌లో పెరుగుతున్న భూముల ధరలకూ, సొంత గూడు కలకు మధ్య నలుగుతున్న పేదవాడికి పరిష్కారం చూపకపోతే ఈ వేడి ఖమ్మం నగరాన్ని మరింత రగిలించే అవకాశం కనిపిస్తోంది.

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

టెహ్రాన్,మార్చి 3: ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి.

# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

## ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం

### కమేనీ కదలికలను గుర్తించి పక్కాగా బాంబింగ్

వాషింగ్టన్,మార్చి3: ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేవకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా–ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేవీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతమొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టా÷–గ్గ÷ట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సమీపంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్–యూఎస్‌ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# అంగన్‌వాడీలపై దమనకాండ

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంగన్‌వాడీలు

## అక్రమ అరెస్టులను ఖండించిన పది లెఫ్ట పార్టీలు



విజయవాడ,మార్చి 3: వేతనాలు పెంచాలని కోరుతూ . శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న అంగన్వాడీల పై ధమనకాండను ఖండిస్తూ?. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనాగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ అంగన్వాడీలు మండిపడ్డారు. వేతనాలు పెంచకుండా ప్రభుత్వం అంగన్వాడీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిన్న ఉదయం నుండి 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది అంగన్వాడీలు నిద్రిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున ధర్నా చౌక్ లో వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అరెస్ట్ చేసిన అంగన్వాడీలను, వారి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. దీనికి సంబంధించి మంగళవారం వామపక్షాలు ఓ ప్రకటనను విడుదల చేశాయి. నిద్రపోతున్న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల మగ పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, పిన్నులతో గుచ్చారనీ, మహిళలపైన తాళ్ళువేసి, ముసుగు గుడ్డ కప్పి బలవంతంగా వ్యాన్‌లలో కుక్కారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంగన్వాడీల బ్యాగులు, సెల్‌ఫోన్‌లు తీసుకోనీయలేదు అని చెప్పారు. అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు బి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మతో సహా ఆయా సంఘాలకు చెందిన సుమారు వెయ్యి మందిని అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టయిన వారిని సుమారు 100 కిలోమీటర్ల దూరంలో పల్నాడు, ఏలూరు, నూజివీడు జిల్లాలోని నర్సారావుపేట, సత్తెనపల్లి, చాట్రాయి, బుట్టాయిగూడెం వగైరా సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లారని అన్నారు. ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకూ కాలకృత్యాలు తీర్చుకోనీయకుండా, వ్యాన్‌ల నుండి దింపకుండా అంగన్వాడీలను తిప్పారని చెప్పారు. మగ పోలీసులు దారుణంగా మహిళల పట్ల ఈ విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని, ఇది నూటికి నూరుపాళ్లు మానవహక్కుల ఉల్లంఘనే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు ఆందోళన చేసిన సందర్భంగా ఆనాటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు ప్రకటించి, జీతాలు పెంచి న్యాయం చేస్తామని టిడిపి వాగ్దానం చేసింది? కానీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మాట తప్పి సమస్యలు పరిష్కరించకపోగా ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని, దీన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల తదితర డిమాండ్లను పరిష్కరించాలని పది వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

# చీప్ ...లిక్కర్ పాలసీ కేసు !



లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతాన ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు. ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకు లు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపో యి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

# తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు అరుదైన వన్యప్రాణులు

## పరస్పర మార్పిడితో జంతువుల రాక





తిరుపతి, : తిరుపతి ఎస్వీ జూపార్కుకు త్వరలో అరుదైన వన్యప్రాణులు రానున్నాయి. విశాఖ జూపార్కు, హైదరాబాదు జూపార్కు, చెన్నైలోని క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు, గుజరాత్ రాష్ట్రం జాంనగర్‌లోని గ్రీన్స్ జువాజికల్ రెస్క్యూ అండ్ రిహాబిటేషన్ సెంటర్ నుంచి మొత్తం 61 వన్యప్రాణులు తిరుపతికి రానున్నాయి. పరస్పర వన్యప్రాణి మార్పిడి విధానం ద్వారా వీటిని తెప్పించనున్నట్లు ఇక్కడి జూ అధికారులు చెప్పారు. తిరుపతినుంచి గరియల్–2, ఇండినగ్ గౌడ్–2, జపనీస్ కోయల్ –4, మస్కోవి డెక్ –4, గే పిలికాన్ –2, వైటఖ్ ఈబీస్ 2 హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్కుకు పంపిస్తారు. అక్కడినుంచి మగ్గర్ క్రోకోడైల్స్ –4, ఇండియన్ మౌస్ డీర్–6, రింగ్ నెక్కుడ్ పీసెంట్ –2, గో÷–డలెన్ పీసెంట్–2, సిల్వర్ పీసెంట్ –1, రెడ్ జంగిల్ ఫోవల్ –2, జంధ్యాకోనూరే 2 ఇక్కడికి రానున్నాయి. మద్రాస్ క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు నుంచి మొసళ్లు–5, ఉప్పునీటి మొసళ్లు 2, ఎల్లో అనకొండ–9 ఎస్వీ జూపార్కుకు రానున్నాయి. విశాఖలోని ఇందిరాగాంధీ జువాజికల్ పార్కు నుంచి ఒక తెల్లపుల్లి ఎస్వీ జూపార్కుకు రానుండగా ఇక్కడున్న తెల్లపులిని వారికి పంపిస్తారు. రెండు అడవికుక్కలు, ఒక తోడేలు, రెండు జింకలు, బూడిదరంగు అడవికోళ్లు రెండు విశాఖ జూకు పంపించనున్నారు. దానికి బదులుగా అక్కడి నుంచి ఒక తోడేలు, రెండు అడవికుక్కలు, రెండు అడవిపిల్లులు, రెండు నీల్‌గై, నాలుగు గ్రీన్ ఇగ్వనాలను తిరుపతి జూపార్కుకు అందజేయనున్నారు. జామ్‌నగర్‌కు తెల్లపులి ఒకటి, ఇండియన్ గౌర్ రెండు, బ్లాక్ బక్–10, సాంబార్–10, బార్కింగ్ డీర్–2, మస్క్వేడక్–2, జాగ్వర్ ఒకటి అందజేస్తారు. దీనికి బదులుగా జీబ్రాలు 4, బ్లాక్ పాంథర్ రెండు, జిరాఫీలు రెండు, జాగ్వార్లు రెండు, రెడ్ నెక్కుడు వాలాబీ నాలుగు తిరుపతి ఎస్వీ జూపార్కుకు అందజేస్తారు.

# 7న పెద్ద స్టీల్ ప్లాంట్ ప్రారంభం

విశాఖపట్టణం, : ఏపీలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గర మార్చి 7న ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా స్టీల్‌ప్లాం ట్ నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ మేరకు మిట్టల్ సంస్థ ట్వీట్ చేసింది. రూ.1.35 లక్షల కోట్లతో.. రూ.2,200 ఎకరాల్లో ఈ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు క్యూకట్టా యి.. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పుడు ఒక్కొక్క పరిశ్రమకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. తాజాగా మరో ప్రతిష్టాత్మక సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన కోసం ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఏఎంఎన్‌ఎస్ (ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా) సంస్థ అనకాపల్లి జిల్లాలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మార్చి 7న శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏఎంఎన్‌ఎస్ యాజమా న్యం శంకుస్థాపనకు సంబంధించిన వివరాలను 'ఎక్స్' ద్వారా ప్రకటించింది.చాలా కాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నామంటూ ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పేర్కొంది. ట్వీట్‌లో శంకుస్థాపనకు సంబంధించి కంపెనీ ఫోటోతో పాటుగా, గూగుల్ మ్యాప్, ఇతర వివరాలను కూడా ప్రస్తావించింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు హాజరవుతారనే చర్చ జరుగుతోంది.. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న నక్కపల్లి మండలంలో ప్రాంతాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటుగా అధికారులు పరిశీలించారు. ఈ మేరకు అక్కడ భద్రతా ఏర్పాట్లను కూడా పరిశీలించారు.ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్‌ను దాదాపు రూ.1.35 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. ఈ భారీ పరిశ్రమను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూమిని ఏపీ ప్రభుత్వం కేటాయించింది. ఎకరా రూ.51,39,690 ధరకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు కోసం తొలిదశలో 2,200 ఎకరాలు కేటాయిం చారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు రాయితీలు, ప్రోత్సాహ కాలతో ప్యాకేజీ కూడా ప్రకటించింది.

# ఏపీలో ఫ్రీహోల్డ్ భూములపై కీలక నిర్ణయం

రాజమండ్రి, : ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోన సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీహోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. 2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూముల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి.నిబంధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ చేయించి.. భారీగా భూముల్ని ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది

# సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

విజయనగరం, :కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్సులో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



హైదరాబాద్,: మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చువుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# డిజిటల్ ఇండియా చట్టం...

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు.సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి" అని స్పష్టం చేశారు.చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల 'ఏజ్ వెరిఫికేషన్' ప్రక్రియ మరింత కఠినతరం కానుంది.అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత 'డిజిటల్ ఇండియా చట్టం' లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది.మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి.అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు - డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది.2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో ''ఇంటర్నెట్'' గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫారమ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను "స్వచ్ఛమైన మధ్యవర్తులు"గా వర్గీకరించారు




మరియు కలిసి సమూహం చేశారు.మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది.డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది,డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది . గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు.డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం.పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.

## ఫ్యామిలీని రాజకీయాల్లోకి తీసుకురావాదు

విజయవాడ, : సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు.. అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి కుటుంబ సభ్యుల హడావుడి ఎక్కువగా ఉంటుందనే మాట వాస్తవం. పార్టీలో, ప్రభుత్వంలో వారి పెత్తనం నడుస్తూ ఉంటుంది. గతంలో ఎందరో రాజకీయ నాయకులు.. ఈ తరహాలో విమర్శలు ఎదుర్కొన్న వారే. తెలంగాణలో 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో విమర్శలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చిన విషయంలో, ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాయి.ఇక 2023లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి విషయంలో కూడా ఇదే తరహాలో విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యుల్లో.. ఆయన సోదరుల పెత్తనం ప్రభుత్వంపై ఎక్కువగా ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. ఇక పార్టీ నేతలు కూడా ఏదైనా కావాలంటే వారి వద్దకు వెళుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏపీలో జగన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా.. ఇదే తరహాలో ఆరోపణలు వచ్చాయి. వైఎస్ కుటుంబం ప్రభుత్వం పై పెత్తనం చేలాయిస్తుందని, కొంతమంది ఆరోపణలు చేశారు.దీనితో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. ప్రభుత్వంలో కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో కాస్త జాగ్రత్త పడుతున్నారు. కుటుంబ సభ్యులు ఎవరూ.. అమరావతి రాకుండా పవన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబుకు కూడా పవన్ కళ్యాణ్.. ఈ అంశానికి సంబంధించి ఓ క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. అనవసరంగా కుటుంబ సభ్యులను అమరావతి తీసుకురావద్దని, సచివాలయానికి గాని, జనసేన పార్టీ కార్యాలయానికి గాని, వారిని దూరంగా ఉంచాలని సూచించారట. అలాగే జనసేన మంత్రులకు కూడా పవన్ కళ్యాణ్ ఇదే తరహాలో స్పష్టమైన సూచనలు చేసినట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కార్యాలయాల్లో కూడా.. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు హడావుడి లేకుండా చూసుకోవాలని పవన్ స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది.

## బస్సులో అకస్మాత్తుగా మంటలు

### పూర్తిగా కాలిపోయిన బస్సు..తప్పిన ముప్పు

విశాఖపట్టణం,మార్చి3: విశాఖ నగరంలోని రుషికొండ బీచ్ రోడ్డులో మంగళవారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు అంటుకోగానే డ్రైవర్ చాకచక్యంగా బస్సులో నుంచి దూకి తప్పించుకున్నాడు. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఉదయం 6 గంటల సమయంలో బస్సు బయలుదేరింది. రుషికొండ సమీపంలోకి రాగానే ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ రాజేష్, వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ఘటనపై పీఎం పాలెం పోలీసులు విచారణ చేపట్టారు.

# పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

## వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ సంప్రదింపులు

న్యూఢిల్లీ,మార్చి 3):ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు భారత్‌కు చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ పరిణామాల నడుమ ఒమన్, కువైట్, ఖతార్ పాలకులతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్, కువైట్ యువరాజు సభా అల్-ఖాలీద్ అల్-సభా, ఖతార్ ఎమిర్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీలతో ప్రధాని మోదీ (ఔజీసు:నిటసజీ ఓనీటతి) ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడారు. ఈ దేశాలపై దాడులను ఖండించారు. అక్కడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. వారి భద్రత గురించి చర్చించారు. దౌత్యమార్గాలు, చర్చల ద్వారా ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని నేతలంతా ఏకాభిప్రాయానికి వచ్చారు' అని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట పశ్చిమాసియాలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే.

# నేడు విరోష్ దంపతుల రిసిప్షన్


## ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# పెద్ది సినిమా రన్‌టైమ్‌పై ఊహాగానాలు

## ఆ వార్తలను కొట్టి పారేసిన చిత్రబృందం




ప్రస్తుతం టాలీవుడ్‌లో భారీ నిడివి గల సినిమాల ట్రెండ్ నడుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే మూడు గంటలకు పైగా రన్ టైం ఉన్నా ప్రేక్షకులు ఆదరిస్తారని రీసెంట్‌గా 'పుష్ప 2' నిరూపించింది. ఈ క్రమంలోనే సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా కూడా 3 గంటల కంటే ఎక్కువ నిడివితో ఉండబోతోందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. సినిమా రఫ్ కట్ ఏకంగా 4 గంటలకు పైగా వచ్చిందని, ఎడిటింగ్ తర్వాత కూడా అది 3 గంటల పైనే ఉంటుందని ప్రచారం జరిగిందిఅయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిత్ర వర్గాలు కొట్టిపారేశాయి. సినిమా నిడివి గురించి వస్తున్నవన్నీ ఊహాగానాలేనని, అభిమానులు వీటిని నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. షూటింగ్ దశలో ఉన్న సినిమా రన్ టైం గురించి ఇప్పుడే మాట్లాడటం సరికాదని, దర్శకుడు బుచ్చిబాబు ఒక పక్కా ప్లానింగ్‌తో సినిమాను రూపొందిస్తున్నారని తెలిపారు.

# సినిమా

# అల్లూ వారింట పెళ్లి బాజాలు

## ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసిప్షన్



అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్ట్రీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది.అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

# లావణ్య త్రిపాఠి..సతీలీలాలవి విడుదల వాయిదా




మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణెళిష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసుకోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'శివ మనసులో శ్రుతి', 'శంకర' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు తాతినేని సత్య ఈసారి పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించనున్నారని తెలుస్తోంది. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత విడుదలవుతున్న తొలి చిత్రం కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఆమె కొత్త లుక్, పాత్రలోని వైవిధ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని యూనిట్ నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై హైప్ పెరిగింది. వాయిదా వార్త అభిమానులను కొంత నిరాశకు గురి చేసినప్పటికీ, క్వాలిటీ కోసం తీసుకున్న నిర్ణయమని మేకర్స్ స్పష్టం చేయడంతో సినీ ప్రియులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 5న వృషకర్మ గ్లింప్స్ విడుదల

అక్కినేని నాగచైతన్య హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో దీనిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ఒక ఆసక్తికరమైన వేదికను ఎంచుకున్నారు. ఈ నెల 5న విడుదల కానున్న 'వృషకర్మ' గ్లింప్స్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పి సి ఎక్స్ స్క్రీన్‌పై ప్రదర్శించనున్నారు.గురువారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. కేవలం మీడియా ప్రతినిధులు మాత్రమే కాకుండా, పెద్ద సంఖ్యలో అక్కినేని అభిమానులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరుకానున్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ సమగ్రాభివృద్ధికి ఎల్లవేళలా సహకారిస్తా

### మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



అల్వాల్, మార్చి 3, (విజన్ ఆంధ్ర): మచ్చ బొల్లారం డివిజన్ ను సమగ్రాభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాన్ని అందజేస్తానని డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఆయన, మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వెంకన్న కాలనీలో 33 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దటానికి తన శాయ శక్తులా పని చేస్తానని కాలనీ వాసులకు హామీనిచ్చారు. వెంకన్న కాలనీలోని 2 ,3, 5 వీధుల్లో అంతర్గత సి సి రో ఈరోజు ప్రారంభం కావడం తో కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కె.సందీప్ రెడ్డి, ఎల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, రవీందర్ ,కొండల్ రెడ్డి, భూషణ్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, సుజాత, పద్మ, లావణ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి బొబ్బిలి, శ్రీశైలం యాదవ్, లడ్డూరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి, వెంకట్ గౌడ్, దిలీప్, సంపత్ యాదవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి.మార్చి 3 : ( విజన్ ఆంధ్ర)కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన షమీమ్ బేగం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 3,25,000/- మూడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పిఏసి చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## పండుగ పూట విషాదం

### --హోలీ వేడుకల్లో పాల్గొని స్నానం చేయడానికి చెరువులోకి వెళ్లి యువకుడు మృతి

(విజన్ ఆంధ్రా)చిన్నశంకరంపేట హోలీ వేడుకల్లో పాల్గొని... మంగళవారం మధ్యాహ్నం స్నానం చేయడానికి గ్రామంలోని చెరువులోకి వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో చోటు చేసుకుంది. రుద్రారం గ్రామానికి చెందిన కర్రే నర్సింలు--నర్సవ్వ దంపతుల రెండవ కుమారుడు కర్రే మహేందర్ (20) శంకరంపేటలో ఉన్న మాలాని ఫోమ్ పరిశ్రమలో కూలీ పనులు చేస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. కాగా మంగళవారం గ్రామంలో హోలీ వేడుకల్లో పాల్గొని మధ్యాహ్నం తన స్నేహితులతో గ్రామంలో ఉన్న చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాస్తూ నీటిలో మునిగి పోగా, స్నేహితులు నీటిలో మునిగిన మహేందర్ ను ఒడ్డుకు చేర్చగా, ఈ విషయం అక్కడే ఉన్న యువకులు గ్రామంలోకి సమాచారం అందించగా గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్లి మృతి చెందిన మహేందర్ కుటుంబీకులు గ్రామస్తులు రోదించారు. ఈ విషయం ఎస్సై నారాయణ గౌడ్ కు సమాచారం అందించగా, సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పంచనామా నిర్వహించారు. మృతుని తండ్రి కర్రే నర్సయ్య ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు



బంగారుపాలెం మార్చ్ 3 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారు పల్లి మండలం నల్లగాంపల్లి రెవెన్యూ లెక్కల బొమ్మాయిపల్లికి చెందిన ఇరువురు రైతులు గత కొద్దిరోజుల నుండి దారి విషయంపై తీవ్రంగా ఒకరు ఒకరు దూషించుకోవడం తమ భూమిలో దారి లేదని గత 30 సంవత్సరాల నుండి దారి పోతున్న దానిని బొమ్మ పెల్లి కు చెందిన రైతు సుబ్బారాయుడు శ్యాంప్రసాద్ ఇరువురు కొట్లాడుకుంటు ఉండడం గ్రామస్తులు చెప్పినా వినకుండా ఒకరికొకరు దూషించుకోవడం ఇలాంటి తగాదాలను బంగారుపాళ్యం తాసిల్దార్ సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఈరోజు బొమ్మ పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల సమక్షంలో దారి సమస్య పరిష్కరించడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



బద్వేలు, మార్చి 3 (విజన్ ఆంధ్ర) స్థానిక మండలంలోని అనంతరాజపురం (లక్ష్మీపాలెం)లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ సభ్యుల, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా స్వాగతం పలికారు. సూర్యనారాయణ రెడ్డి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఆలయ చైర్మన్ సంజీవ్ కుమార్ ,కమిటీ సభ్యుల & గ్రామస్తుల అభ్యర్థన మేరకు నూతనంగా తయారుచేసిన స్వామివారి రథానికి సంబంధించి నూతన షెడ్డు నిర్మించాలని కోరారు. వెంటనే స్పందించినసూర్యనారాయణ రెడ్డి తన సొంత నిధులతో షెడ్డు నిర్మిస్తానని కమిటీ సభ్యులకి&స్థానిక ప్రజలు కు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లక్ష్మీ పాలెం గ్రామస్తులు గానుగపెంట పెద్ద వేమయ్యబుచ్చిరెడ్డి వెంకటరత్నం రెడ్డి, చెంచాని చిన్న గురవయ్య, కాకాని నరసింహ ,పీరయ్య,నల్లి నరసింహులు,సంపతి వెంకటసుబ్బయ్య,అనంతరాజపురం యూత్, ఆలయ కమిటీ తోపాటు చెరుకూరి రవికుమార్ ,పరిటాల వెంకటసుబ్బయ్య, అరవ శ్రీనివాసులు రెడ్డి. బీరం జయరాంరెడ్డి ,కొంకుల రాంబాబు, బి కోడూరు రమణారెడ్డి. 12 వ వార్డు కౌన్సిలర్ కృష్ణ యాదవ్. బాదిరెడ్డి వీరారెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి. కొంకుల వెంకటరమణ,అశోక్ కుమార్,తోట రాము, మాచుపల్లి కృష్ణారెడ్డి ,సమరసింహారెడ్డి, కుడుముల చిన్నపరెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి, సుబ్బరాయుడు యాదవ్, సాంబశివారెడ్డి విద్యానగర్,బైసాని శివరామిరెడ్డి,రామకృష్ణారెడ్డి కమలకూరు,ఉప్పత్తి సుబ్బారెడ్డి,మల్రెడ్డి నవీన్ రెడ్డి,కొమ్మూరు గురుప్రసాద్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులుతదితరులు పాల్గొన్నారు

# ఈ పాపం ఎవరిది

**సభ్య సమాజం సిగ్గుపడేలా గర్భం దాల్చిన జిల్లాలో ఒక ఇంటర్ విద్యార్థి**

**గుట్టు చప్పుడు కాకుండా ఒక ఆసుపత్రిలో ప్రసవం కోడేరు లో ఆలస్యంగా వెలుగులోకి**


**జిల్లా విద్యాశాఖ అధికారి లోపమే?? ఈ దారుణాలకు కారణమంటున్న స్థానికులు**

**తక్షణమే విద్యార్థి చదువుతున్న పాఠశాల ఎస్ ఓ ఏఎన్ఎం లను ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలి అంటున్న పట్టణ ప్రజలు**

కొల్లాపూర్ మార్చి 3 : (విజన్ ఆంధ్ర) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ హాస్టల్లో కస్తూర్బా పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం లభిస్తుందని అడ్మిషన్లను తీసుకొని విద్యార్థులను హాస్టల్లో వదిలిపెట్టి వెళ్తుంటారు .కానీ జిల్లాలో ఒక కస్తూర్బా పాఠశాలలో ఒక విద్యార్థి సభ్య సమాజం సిగ్గుపడేలా కస్తూర్బా పాఠశాలలో 11వ తరగతి చదువుతున్న విద్యార్థి గర్భం దాల్చింది. వార్త పూర్తి వివరాలకు వెళితే, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఒక మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని కొన్ని రోజుల క్రితం గర్భం దాల్చింది ఈ విషయాన్ని పాఠశాల ఎస్ఓ ఏఎన్ఎం ఉపాధ్యాయ సిబ్బంది వెలుగులోకి వెళ్తే మాకు చెడ్డ పేరు వస్తుందనే ఉద్దేశంతో ఈ సమాచారాన్ని బయటకి పోక్క నివ్వకుండా కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ఓ వారిలో వాళ్లే దాచిపెట్టి గర్భం దాల్చిన విద్యార్థిని నాగర్ కర్నూల్ జిల్లాలోని ఒక ఆస్పత్రిలో ప్రసవం నిర్వహించారు. ఈ విషయం తీరా ఆ నోట ఈ నోట తెలుగులోకి రావడంతో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ అలాంటిది ఏమి జరగలేదని ఈ సమాచారాన్ని పత్త ఎగరవేశారు. గతంలో కూడా ఈమె పని చేసిన కస్తూర్బాలో విద్యార్థులు మిస్సింగ్ అయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటనను మనం వార్త పత్రికలో చూసాం అయినా కస్తూర్బా లో గట్టి బాధ్యతలు చేయకపోవడం ఎస్ఓ పనితీరు సరిగా లేకపోవడం వలనే ఈ దారుణం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్లు విద్యార్థికి జరిగిన సంఘటనపై చర్యలను చేపట్టి బాధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే కుటుంబ సభ్యులకు విద్యార్థికి న్యాయం చేయాలని ప్రజలు మానవీయ కోణం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి విధి నిర్వహణ సరిగా చేపట్టని కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ఏఎన్ఎం లను తక్షణమే వీధుల నుండి రిమూవ్ చేయాలని స్థానికులు పై అధికారులను కోరారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి నామమాత్రం తనిఖీలే ఉన్నాయని ఇలాంటి దారుణాలు మరొకసారి పునరావతం కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఒక మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ను విధుల నుండి శాశ్వతంగా రిమూవ్ చేయాలని , ఎస్ ఓ కు సహకరించిన సిబ్బందిపై వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ హాస్టల్లో స్కూళ్లలో తమ పిల్లల్ని చదివించాలంటే ఇలాంటి దారుణాలు చూడాల్సి వస్తుందని నాగర్ కర్నూలు జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ రోజురోజుకు భ్రష్టు పట్టిపోతుందని తనిఖీలకు వెళ్తున్న విద్యాశాఖ ఇతర శాఖలకు చెందిన అధికారులకు నాటుకోడి తో భోజనం విందులు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులకు చేరవేస్తున్నారు. ఇలా తనిఖీలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులే విందు లాంటి భోజనంలో కూర్చొని రుచికరమైన వంటలను వండించుకొని తిని నామమాత్రపు తనిఖీలు చేసి వస్తున్నారని విద్యాశాఖలో ఏం జరుగుతుందని స్థానికులు కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. **ఈ విషయంపై జి సి డి ఓ వివరణ కోరగా** కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఒక మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థి జిల్లాలోని ఒక ఆసుపత్రిలో ప్రసవించిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని తాను మూడు రోజుల నుండి సెలవులో ఉన్నానని ఆయన విషయం తెలియన తెలిసిన వెంటనే ఎస్ఓ కు ఫోన్ లో అడిగానని, ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని పూర్తి విచారణ చేపట్టి ఎస్ఓపై ఏఎన్ఎంలపై ఎస్ ఓ కు సహకరించిన సిబ్బంది ఎవరైనా ఉంటే వాళ్లపై చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ విషయంపై నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా,ఆయన స్పందించలేదు .

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం కార్యక్రమ

### ..జిల్లా కలెక్టర్ ల సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 03 ,(విజన్ ఆంధ్ర) ఈ నెల (మార్చి) 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రణాళిక శాఖ నోడల్ విభాగంగా వ్యవహరించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నాట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలతో ఈ కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు.. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత & డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ప్రత్యేక అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ను ప్రభుత్వం వినియోగించనుందనీ, క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా, వేగంగా జరిగేలా చూడటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

### - 7 తులాల బంగారం రికవరీ

శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 3: (విజన్ ఆంధ్ర)మదీనగూడలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ శివాజీ నగర్‌కు చెందిన జె. దుర్గ (45) అనే మహిళ అదే ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందిగత నెల ఫిబ్రవరి 25న, చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆమె ఎస్ఐసీయూలో ఉండగా, ఆయన గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితురాలు కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో (రాత్రి 8:51 నుండి 8:56 మధ్య) లోపలికి ప్రవేశించి, బ్యాగులో భద్రపరిచిన 3 తులాల గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులతో పాటు 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు ఉదయం బాధితుడు తన వస్తువులు



పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు, డీఐ రమేష్ నాయుడు నేతృత్వంలో ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత భద్రతా సిబ్బందికి తన సంచిని చూపించకుండా తనిఖీల నుండి తప్పించుకోవడం కెమెరాలో రికార్డ్ అయ్యింది. సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆమె నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించిందిస్వాధీనం చేసుకున్న సొత్తు:నిందితురాలి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు 2.5 తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి, బాధితులకు న్యాయం చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ప్రజలు, ఆసుపత్రి యాజమాన్యాలకు సూచనలు:ఆసుపత్రులకు వచ్చేటప్పుడు విలువైన ఆభరణాలు, భారీ నగదు వెంట తీసుకురావద్దు. ఆసుపత్రి యాజమాన్యాలు తమ సిబ్బందిపై నిఘా ఉంచాలన్నారు.సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## యాప్రాల్ జన ఔషధీ కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహణ




అల్వాల్, మార్చి 3,( విజన్ ఆంధ్ర): ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధీ ఉత్సవాల్లో భాగంగా, మంగళవారం మూడవ రోజు యాప్రాల్ జన ఔషధీ కేంద్రం వద్ద గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, నేత్ర, దంత పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ సుదర్శన్, బీజేపీ నేరేడ్మెట్ డివిజన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ సత్య నారాయణ బాబు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి హాజరై ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ..యాప్రాల్ ప్రాంతంలో వేలాది మంది ప్రజలు జన ఔషధీ కేంద్రం ద్వారా మార్కెట్ ధరల కంటే 50% నుండి 90% వరకు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు పొందుతున్నారని తెలిపారు. బీపీ, షుగర్, కిడ్నీ, ఇతర వ్యాధుల మందులతో పాటు ప్రోటీన్ పౌడర్లు, మహిళల కోసం సానిటరీ నాప్కిన్లు (ఒక్క రూపాయికే) అందుబాటులో ఉండటం గొప్ప విషయమన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, స్థానికంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్న గోపు రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు గోపు రమణారెడ్డి మాట్లాడుతూ.. జన ఔషధ కేంద్రంలో ప్రజలు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు పొందుతూ ధన్యవాదాలు తెలియ జేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. సుమారు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు కూడా ఇక్కడి సేవలను వినియో గించుకుంటూ డబ్బు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం మార్చి 1 నుండి 7 వరకు జన ఔషధీ ఉత్సవా లు నిర్వహించబడుతున్నా యని, ఈ ఉత్సవాల్లో భాగంగానే ఈ రోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి శిబిరాలు భవిష్యత్తులో ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించేందుకు ఇవి ఎంతో తోడ్పడతాయన్నారుఈ శిబిరానికి మెడికవర్ ఆసుపత్రి, సికింద్రాబాద్, అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రి, ఎస్సార్ నగర్ వారి వైద్య బృందాలు సహకరించాయని, ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దాదాపు 200 మందికి పైగా రోగులు ఈ వైద్య శిబిరాన్ని వినియో గించుకున్నారని ఆయన తెలిపారు.

## మియాపూర్ మక్తలో విషాదం: ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య



శేరిలింగంపల్లి.మార్చి 3: (విజన్ ఆంధ్ర) మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి 20 , మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లవ్ లో పీజీ హాస్టల్ లో ఉంటూ జీవనం కొనసాగుతుంది.ఒక సంవత్సరం నుండి ఫస్ట్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తుంది.సోమవారం సోని పని వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది గదిలో తోటి స్నేహితులు ఉద్యగాలకు వెళ్లారు. స్నేహితులు రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ రూమ్ కు వచ్చి చూసేసరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉన్నాయి. ఎంత పిలిచినా ఉలుకు పలుకు లేదు స్నేహితులు,హాస్టల్ యాజమాన్యం కిటికీ లోనుండి చూడగా సోని పైకప్పు ఉక్కు కు చున్నీతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది వెంటనే తలుపులు బద్దల కొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు .సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.గత కొంతకాలంగా తన సొంత గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆమె ప్రేమించుకుంటున్నారు. వారి మధ్య గొడవలతో మనస్తపం చెంది ఉండవచ్చు.కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## నేడు జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ



అనంతపురం మార్చి 3 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు బుధవారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా అధికారులు తీసుకున్న నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఏ ఒక్క జర్నలిస్టు ప్రమాదాలకు గురి కాకూడదని ప్రధాన ఉద్దేశంతో ఈ ఉచిత హెల్మెట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మత్స్య రామలింగారెడ్డి తెలిపారు. కావున అర్హులైన ప్రతి జర్నలిస్టు ఉదయం ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.